RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:76 WEDNESDAY, AUGUST 26,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :76 బుధవారం, ఆగష్టు 26, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సెప్టెంబర్ 7 నుంచి



## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!
- ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన

వివరాలు2లో

## రక్షా బంధన్ వేళ కల్తీ మిఠాయిల కలకలం



### ఏకంగా 10 లిక్వింటాళ్ల రసగుల్లాలు సీజ్.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రక్షా బంధన్ ముందు ఘజియాబాద్‌లో 10 క్వింటాళ్ల కల్తీ రసగుల్లాలు సీజ్ అయ్యాయి. పనీర్, చక్కెరతో పాటు రసాయనాలతో తయారైన ఈ మిఠాయిలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడి లైసెన్స్ రద్దు చేయడంతో పాటు, పరీక్షలకు నమూనాలను పంపారు. పండుగల వేళ కల్తీ ఆహారానికి మిగతా2లో

# మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను వేగవంతం చేయండి



- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలి
- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, అసైన్డ్ భూముల సేకరణకు ప్రత్యేక విధానం
- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు తీసుకోవాలి
- మూసీ ప్రాజెక్ట్ ఫేజ్--2కు త్వరగా టెండర్లు పిలవాలి
- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలి
- మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయానికి వెంటనే టెండర్లు
- కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలి

తెలంగాణ పత్రిక : మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాల న్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయ పరమైన చిక్కులు రాకుండా చూడాల న్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్లను పిలవాలని మిగతా2లో

## విద్యార్థులకు గుడ్‌న్యూస్



### ఆగస్ట్ 31 నుంచి కొత్త పథకం ప్రారంభం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు రేవంత్ సర్కార్ మరో అదిరిపోయే శుభవార్త చెప్పింది. విద్యార్థులకు పోషకమైన బ్రేక్‌ఫాస్ట్‌ను అందించే ఉద్దేశంతో సింగరేణి సీఎస్ఆర్ నిధులు, హరేకృష్ణ ఫౌండేషన్ సహకారంతో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లోని 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పక్కా శాఖాహారంతో కూడిన పోషకాహార అల్పాహారాన్ని అందించేందుకు సిద్ధమైంది. ఆగస్ట్ 31 నుంచి ఈ పథకాన్ని అధికారికంగాల్లో ఆమల్లోకి తీసుకురానుందిప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులు అర్ధాకలితో ఉండకూడదనే ఉద్దేశంతో, వారిలో చదువుపై ఏకాగ్రత మిగతా2లో

## వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి



### ప్రతి మొక్కను సంరక్షించాలి..
### NMMS హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలి..

తెలంగాణ పత్రిక : రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభి వృద్ధి మిగతా2లో

## హైదరాబాద్ ప్రజలకు అర్ధరాత్రి తర్వాత కూడా ఆర్టీసీ బస్సులు.!




తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్. టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. రాత్రిపూట కూడా బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురానుంది. వివిధ రద్దీ రూట్లల్లో వీటిని నడపనుంది. ఈ మేరకు పైలట్ ప్రాజెక్టుగా కొన్ని రూట్లలో నడపనుండగా.. అనంతరం మిగతా రూట్లల్లో ప్రవేశపెట్టనుంది హైదరాబాద్ వాసులకు భారీ గుడ్‌న్యూస్. ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ మిగతా2లో

## H-1B వీసాలపై భారతీయులకు బిగ్ షాక్




### ట్రంప్ సర్కార్ కొత్త ప్రతిపాదన ఇదే.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం H-1B వీసాలపై 1,03,265 డాలర్ల అదనపు రుసుమును ప్రతిపాదించింది, ఇది సుమారు రూ. 90 లక్షలు. అమెరికాలో ఉద్యోగాలు కోరుకునే భారతీయ నిపుణులకు ఇది పెద్ద షాక్. ఈ రుసుము మిగతా12లో



## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక :మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్ లో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మిగతా2లో

## గచ్చిబౌలిలో ఆగని కూల్చివేతలు

- అంజయ్య నగర్‌లో కొనసాగుతున్న కూల్చివేతలు
- ఇప్పటికే రెండు భవనాలు నేలమట్టం
- మరో ఆరంతస్తుల భవనం కూల్చివేత పనులు ప్రారంభం

2

### ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ..
## విదేశీ విద్య అందిస్తారంట

- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన బండి
- ఫీజు బకాయిలు అందకపోవడంతో విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారన్న ఆవేదన
- బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్న సంజయ్



2

## ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

- కులగణన విధానంపై ఖర్గే, రాహుల్ అభ్యంతరం
- ప్రధాని మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ
- ఓపెన్ ఎండెడ్ విధానంతో కులాల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం
- కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని డిమాండ్
- తెలంగాణ, బిహార్ సర్వేల తరహాలో జాబితా రూపొందించాలని సూచన



2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను వేగవంతం చేయండి

మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలి ంగ్ పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవా లన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకో వాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించా రు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. మంగళవారం MCRHRD బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, నవీణా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, GHMC కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహా రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయ ంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజు ల పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమా వేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుం చి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపె ట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజ ెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగం గా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశిం చారు. భూసేకరణలో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిం చారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అను మతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మం జూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మె ల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారి ంచాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మం త్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు.

### ప్రతి మొక్కను సంరక్షించాలి..

మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.

### NMMS హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలి..

పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చీవీమీ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశించారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

### ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వ మైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు. వంద లాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టాం ంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం మీ వంతు.. మళ్లీ వాటిని తొలగించుకోవడానికి దరఖా స్తు లు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగడం ప్రజల వంతా?" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సూటిగా నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పును వెంటనే సవరించాల్సిన బాధ్యత మంత్రిపైనే ఉంద న్నారు. లక్షలాది మంది ఆస్తులను రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపడ్డారు. 30 శాతం కమీ షన్ల దురాశతోనే ఈ భూములన్నింటినీ 22ఏలో పెట్టారంటూ హరీశ్ రావు ఆరోపించారు. మంత్రి అత్యాశ ఏదో ఒకరోజు ఆయన దుఃఖానికి కారణమ వుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రల వల్ల లక్షలాది మంది జీవితాలు నాశనమవుతు న్నాయ ని... పిల్లల పెళ్లిళ్లు ఆగిపోతున్నాయని, దవా ఖాన ఖర్చుల కోసం ఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెడదా మంటే బ్యాంకులు సైతం తీసుకోవడం లేదని ఆందో ళన వ్యక్తం చేశారు. ప్రాపర్టీల విలువలు పడిపోయి, అప్పు పుట్టక, ఆస్తులు అమ్ముకోలేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాబట్టి ప్రజలతో ఆన్‌లైన్ దరఖాస్తులు పెట్టించకుండా, ప్రభుత్వం వెంటనే ఈ 22ఏ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ.. విదేశీ విద్య అందిస్తారంట

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉన్న విద్యా సంస్థలకే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని... అలాంటప్పుడు విదేశీ విద్యను అందిస్తామని, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఫీజు బకాయిలు అందకపోవడంతో రాష్ట్రంలో అనేక కళాశాలలు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని బండి సంజయ్ తెలిపారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని, అయినా సీఎంకు పట్టకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. బకాయిలు అడిగిన కళాశాల యాజమాన్యాలను బెదిరించడం తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఈ రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడం వల్ల ముఖ్యంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకేసారి (వన్ టైం సెటిల్‌మెంట్) బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. హామీలు ఇచ్చి మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతోందని విమర్శించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తలెత్తే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్..

ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు రేవంత్ సర్కార్ మరో అదిరిపోయే శుభవార్త చెప్పింది. విద్యార్థులకు పోషకమైన బ్రేక్‌ఫాస్ట్‌ను అందించే ఉద్దేశంతో సింగరేణి సీఎస్ఆర్ నిధులు, హరేకృష్ణ ఫౌండేషన్ సహకారంతో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లోని 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పక్కా శాఖాహారంతో కూడిన పోషకాహార అల్పాహారాన్ని అందించేందుకు సిద్ధమైంది. ఆగస్ట్ 31 నుంచి ఈ పథకాన్ని అధికారికంగాల్లో ఆమల్లోకి తీసుకురానుందిప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులు అర్ధాకలితో ఉండకూడదనే ఉద్దేశంతో, వారిలో చదువుపై ఏకాగ్రత పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే మంచిర్యాల జిల్లాలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో సుమారు 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక 'రూఫ్ టాప్ ఆటోమేటెడ్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేసింది. సింగరేణి సీఎస్ఆర్ నిధులు, హరేకృష్ణ ఫౌండేషన్ సహకారంతో జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లోని 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పక్కా శాఖాహారంతో కూడిన పోషకాహార అల్పాహారాన్ని అందించేందుకు సిద్ధమైంది. ఆగస్టు 31 నుంచి జిల్లా వ్యాప్తంగా ఈ పథకాన్ని అధికారికంగా అమలు చేయనుందిఅత్యాధునిక సాంకేతికత.. భారీ వంట సామర్థ్యం విద్యార్థులందరికీ వేగంగా, పరిశుభ్రమైన వాతావరణంలో అల్పాహారం అందించేందుకు కిచెన్‌లో భారీ సామర్థ్యం కలిగిన ఆధునిక యంత్రాలను అమర్చారు. గంటకు 8 వేల ఇడ్లీలు, 3 వేల దోశలు, 5 వేలకు పైగా పూరీలు తయారు చేసేలా ఈ వంటశాలను ఏర్పాటు చేశారు. అంతేకాదు మధ్యాహ్న భోజనం ఏర్పాటు కోసం కేవలం 15 నిమిషాల్లోనే 1,000 మందికి సరిపడా అన్నం, 2 గంటల వ్యవధిలో 5 వేల మంది విద్యార్థులకు సరిపడా సాంబారు, కూరలు వండేలా పరికరాలను ఈ కిచెన్‌లో అమర్చారు. అలాగే కూరగాయలను శుభ్రం చేయడానికి, తరగడానికి ప్రత్యేక వెజిటబుల్ వాషింగ్, కటింగ్ యూనిట్లతో పాటు మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేశారుమౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ ఈ వంటశాలలో స్వచ్ఛమైన తాగునీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్, నిరంతర ఆవిరి సరఫరాకు బాయిలర్ ప్లాంట్, వంట గ్యాస్ కోసం సెంట్రల్ గ్యాస్ బ్యాంక్ వంటి సదుపాయాలను కూడా అందుబాటులోకి ఉంచారు. వీటితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వ్యర్థ నీటిని శుద్ధి చేసేందుకు కూడా ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వంట ప్రక్రియలో వెలువడే వ్యర్థాల ద్వారా బయోగ్యాస్ తయారు చేసే ప్రత్యేక వ్యవస్థను కూడా ఈ కిచెన్‌లోనే అందుబాటులోకి తీసుకొచ్చారు. అంటే కిచెన్‌లోకి వచ్చే ఏ ఒక్క పదార్థం కూడా పనికి రాకుండా పోదు. ప్రతి ఒక్కదాన్ని సమర్థవంతంగా వినియోగించేలా దీన్ని తీర్చి దిద్దారు అధికారుల

## గచ్చిబౌలిలో ఆగని కూల్చివేతలు..

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత ప్రక్రియ మంగళవారం కూడా కొనసాగింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైడ్రా అధికారులు సంయుక్తంగా ఈ కూల్చివేతలను చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మంగళవారం రెండు భవనాలను పూర్తిగా నేలమట్టం చేశారు. వీటితో పాటు మరో ఆరంతస్తుల భవనం కూల్చివేత పనులు సైతం కొనసాగుతున్నాయి. భారీ యంత్రాల సాయంతో అధికారులు ఈ పనులను పర్యవేక్షిస్తుండగా, ఆ ప్రాంతంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. గత శనివారం అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం విదితమే. ఈ విషాదకర ఘటన నేపథ్యంలో అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ప్రమాదకరంగా ఉన్న ఇతర అక్రమ కట్టడాలను, పాక్షికంగా దెబ్బతిన్న నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నివారించేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే లేఖ..

ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ రాశారు. ప్రస్తుతం ప్రతిపాదించిన 'ఓపెన్ ఎండెడ్' విధానాన్ని మార్చి.. కులాల పేర్లతో కూడిన డ్రాప్‌డౌన్ జాబితాను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుత విధానంలో వ్యక్తులు తమ కులం పేరును ఎలా చెబితే అలా నమోదు చేస్తారని ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు. ఒకే కులానికి ప్రాంతాలను బట్టి వేర్వేరు పేర్లు, ఉపకులాలు, భాషా రూపాలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. దీంతో ఒకే కులానికి చెందినవారి వివరాలు వేర్వేరు పేర్లతో నమోదైతే.. ఆ కులం వేలాది ఎంట్రీలుగా విడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా జరిగితే కులాల జనాభాపై కచ్చితమైన సమాచారం లభించదని తెలిపారు. ఫలితంగా వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, ఇతర అణగారిన వర్గాల స్థితిగతులపై సరైన అంచనా సాధ్యం కాదన్నారు. విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయానికి సంబంధించిన నిర్ణయాలపై దీని ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలో ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అన్నది కూడా తేలకపోవచ్చని కాంగ్రెస్ నేతలు అన్నారు. కులగణనలో 'బ్యాక్‌వర్డ్ క్లాస్' అనే పదం చేర్చలేదని లేఖలో ప్రస్తావించారు. కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని వారు సూచించారు. ఎస్సీ, ఎస్టీల గణనలో ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల ప్రభుత్వ జాబితాలు, ఆంథ్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వివరాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించవచ్చున్నారు. తెలంగాణ, బీహార్ కుల సర్వేల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రశ్నావళిని రద్దు చేసి.. రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజలతో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ కోరారు.

## రక్షా బంధన్ వేళ కల్తీ మిఠాయిల కలకలం

రక్షా బంధన్ ముందు ఘజియాబాద్‌లో 10 క్వింటాళ్ల కల్తీ రసగుల్లాలు సీజ్ అయ్యాయి. పనీర్, చక్కెరతో పాటు రసాయనాలతో తయారైన ఈ మిఠాయిలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడి లైసెన్స్ రద్దు చేయడంతో పాటు, పరీక్షలకు నమూనాలను పంపారు. పండుగల వేళ కల్తీ ఆహారానికి అడ్డుకట్ట వేయడానికి దేశవ్యాప్తంగా ఆహార భద్రత తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. రక్షా బంధన్ పండుగకు ముందు దేశవ్యాప్తంగా కల్తీ ఆహార పదార్థాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఆహార భద్రతా శాఖ అధికారులు భారీగా కల్తీ రసగుల్లాలను స్వాధీనం చేసుకున్నారు. విజయ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిహారీపురాలో ఓ గిడ్డంగిపై దాడులు నిర్వహించిన అధికారులు దాదాపు 10 క్వింటాళ్లు అంటే 1,000 కిలోల తయారైన ఛేనా రసగుల్లాలను సీజ్ చేశారు. కల్తీ మిఠాయిల తయారీ, నిల్వ జరుగుతోందన్న పక్కా సమాచారంతో అధికారులు ఈ దాడులు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న రసగుల్లాల తయారీలో కల్తీ పనీర్, చక్కెరతో పాటు 'సెఫోలైట్' వంటి రసాయనాలను ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. ప్రాంగణం నుంచి నాలుగు నమూనాలను సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపారు. మరోవైపు సీజ్ చేసిన మిఠాయిలను నిబంధనల ప్రకారం పారవేసే ప్రక్రియను అధికారులు చేపట్టారు. నిర్వాహకుడి లైసెన్సును రద్దు చేసిన అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## హైదరాబాద్ ప్రజలకు అర్ధరాత్రి తర్వాత కూడా ఆర్టీసీ బస్సులు.!

ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ భారీ శుభవార్త అందించింది. ఇప్పటివరకు అర్ధరాత్రి వరకు నగరంలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటున్నాయి. సాయంత్రం షిఫ్టులు చేసుకుని ఇళ్లకు వెళ్లేవారికి ఇవి ఉపయోగపడనున్నాయి. అయితే ఇక నుంచి అర్ధరాత్రి దాటాక కూడా బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఇక నుంచి రాత్రి 10.30 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు బస్సులను వివిధ రూట్లలో తిప్పనుంది. ప్రస్తుతం రాత్రి 12 గంటల వరకు బస్సులు అందుబాటులో ఉంటుండగా.. ఉదయం 5 గంటల తర్వాత తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక నుంచి అర్ధరాత్రి 12 నుంచి 5 గంటల వరకు కూడా బస్సు సర్వీసులు నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.

### తెల్లవారుజాము వరకు బస్సులు

ముందుగా ప్రయోగాత్మకంగా కొన్ని బస్సులను రాత్రి 10.30 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు తిప్పనుంది. ప్రయాణికుల ఆక్యుపెన్సీ, స్పందన ఆధారంగా మరిన్ని సర్వీసులను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం కొన్ని రూట్లలో తిప్పనుండగా.. అనంతరం ఇతర మార్గాల్లో కూడా ప్రవేశపెట్టనున్నారు. తొలి దశలో రద్దీగా ఉండే ఆరు ప్రధాన మార్గాల్లో బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఒక్కో మార్గంలో కనీసం 5 చొప్పున 30 బస్సులను తిప్పనున్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల నుంచి బస్సులు అర్ధరాత్రి సిటీలోకి చేరుకుంటాయి. అలాగే నగరంలో రాత్రి షిఫ్టులు చేసేవారికి కూడా బస్సులు అందుబాటులో ఉండటం లేదు. దీంతో ఇలాంటి ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని బస్సులను అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తిప్పాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలి: సీఐటీయూ

**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 25**

దమ్మపేట: మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, గుడ్ల వంట బిల్లులు వెంటనే చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ జగపతిరావుకు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ, పాఠశాలలు పునఃప్రారంభమైన ఈ మూడు నెలల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని




తెలిపారు. ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెనూ చార్జీలు పెరగకపోవడంతో వంట కార్మికులు పాఠశాల మెనూ ప్రకారం వంటలు చేయడం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మధ్యాహ్నం భోజన కార్మికులకు 10 వేల రూపాయల వేతనం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. కార్మికులు సొంత డబ్బులు ముందస్తుగా పెట్టుబడిగా పెట్టి గుడ్లు, కూరగాయలు తెచ్చి వండి పెడుతున్నప్పటికీ, రెండు నెలల బిల్లులను ప్రభుత్వం నేటికీ విడుదల చేయలేదని అన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు, గుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి. ప్రభుత్వమే నేరుగా వంట గ్యాస్, గుడ్లు సరఫరా చేయాలి. నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెనూ చార్జీలను పెంచాలి. కార్మికులకు గుర్తింపు కార్డులు, దుస్తులు (యూనిఫాం) అందజేసి, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, నాయకులు సత్యవతి, శ్రీదేవి, పార్వతి, జయలక్ష్మి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ--సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత కార్యాచరణ అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు గిర్దావర్లు గ్రామ పాలనాధికారులకు (జీ.పి.ఓ) గ్రామాల రీ--సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ--సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ--సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రీ--సర్వే ప్రారంభానికి ముందు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి భూ యజమానులు పట్టాదారులు రైతులు ప్రజా ప్రతినిధులకు సర్వే



కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు ప్రభుత్వ భూములు అటవీ భూములు చెరువులు కుంటలు వాగులు రహదారులు శ్మశానవాటికలు ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు పాత గ్రామ పటాలు సేత్వార్ టిప్పన్ ఖాస్రా పహాణి ప్రస్తుత భూ రికార్డులు రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి వారి



సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో రీ--సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు గ్రామ సరిహద్దుల నిర్ధారణ గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత మ్యాపుల తయారీ రికార్డుల పరిశీలన ఫారాలు --రిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు క్షుణంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బి.ఎస్. లత అడిషనల్ కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు రెవెన్యూ సర్వే ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు తహసీల్దార్లు గిర్దావర్లు గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగాల కొరకు ప్రయత్నించే అభ్యర్థులకు ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 25**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలోని సివిల్, ఏఆర్, టీజీఎస్పీ విభాగాలతో పాటు ఎస్పీఎఫ్ (ఎస్పీఎఫ్), జైళ్ల శాఖ ( వ్రూషన్) ఫైర్ ( ఫైర్) విభాగాల్లో సుమారు 7,437 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల సాధనలో తోడ్పడేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన మారుమూల ప్రాంతాలకు చెందిన యువతి, యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కోచింగ్‌లో భాగంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే రాత పరీక్షలకు సంబంధించిన శిక్షణతో పాటు, పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఫిజికల్ ట్రైనింగ్ ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించబడు




తుందని చెప్పారు. పోలీసు శాఖలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు 26-08-2026 నుండి 31-08-2026 వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వబడిన దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి, విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి సమర్పించాలని సూచించారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, అర్హులైన ప్రతిభావంతులైన అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు 06-09-2026 (ఆదివారం) నాడు కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం మణుగూరు పట్టణాలలో ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ (అర్హత పరీక్ష) నిర్వహించబడుతుందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం ఇతర పూర్తి వివరాలను అధికారికంగా మీడియా ద్వారా ప్రకటిస్తామని వెల్లడించారు. సమాచారం కొరకు ఎస్బి శ్రీశ్రీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మొబైల్ నెంబర్ 8712682013 సంప్రదించవలసినదిగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం లక్ష్యంగా పెట్టుకున్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో కృషి చేసి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి. జిల్లా పోలీసు శాఖ అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్‌ను ప్రతి అభ్యర్థి వినియోగించుకోవాలని కోరుతున్నాను" అని ఆకాంక్షించారు.

# దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు కృషి చేసిన సీనియర్ న్యాయవాది మందడపు రాజేంద్రప్రసాద్‌కు ఘన సన్మానం

**-ప్రజలకు న్యాయం చేరువ చేయాలనే సంకల్పంతో విశేష కృషి**
**-ఏళ్ల తరబడి అవరోధాలను ఎదుర్కొని కోర్టు ఏర్పాటుకు కృషి**
**-సేవలను కొనియాడిన దమ్మపేట న్యాయవాదులు**

**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగష్టు 25**

దమ్మపేట: ప్రజలకు న్యాయం మరింత చేరువ కావాలనే సంకల్పంతో దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటు కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మందడపు రాజేంద్రప్రసాద్‌ను దమ్మపేట న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దమ్మపేట ప్రాంత ప్రజలు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం వెళ్లాల్సి వచ్చేది. అశ్వారావుపేట ప్రాంతం నుంచి కొత్తగూడెం వరకు సుమారు వంద కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి




రావడంతో పేదలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించిన మందడపు రాజేంద్రప్రసాద్ ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలంటే న్యాయస్థానం ప్రజల చెంతకు రావాలనే లక్ష్యంతో దమ్మపేటలో కోర్టు ఏర్పాటు కోసం కృషి ప్రారంభించారు. ఈ ప్రయత్నంలో ఎన్నో కష్టాలు, అవరోధాలు ఎదురైనా ఆయన వెనుకడుగు వేయకుండా ప్రజా ప్రయోజనమే ధ్యేయంగా ముందుకు సాగారు. ఎన్నో సంవత్సరాలుగా ఆయన చేసిన కృషి, పట్టుదల, న్యాయవ్యవస్థ పట్ల ఉన్న అంకితభావం ఫలితంగా దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు మార్గం సుగమమైందని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం మరింత చేరువ కావడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దమ్మపేట న్యాయవా దుల సంఘం అధ్యక్షుడు గొంది మురళీమోహన్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు మందడపు రాజేంద్ర ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట న్యాయస్థాన న్యాయమూర్తి డాక్టర్ బి. భవాని, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లక్కినేని నరేంద్రబాబు, ఉపాధ్యక్షుడు శ్యాం సుధాకర్, సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు టి. ఆడమ్స్, న్యాయవాదులు తుమ్మ రాంబాబు, దారా మాధవరావు, కాలం సంధ్యారాణి, సంజయ్, భవాని కృష్ణ యాదవ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు మొక్కలే ఆధారం




**ముధోల్: 25ఆగస్టు (తెలంగాణ పత్రిక)**

మానవ మనుగడకు మొక్కలే ఆధారమని చించాల సర్పంచ్ సర్వేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని చించాల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా మొక్క లను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ..భూమిపై సర్వ జీవుల మనుగడకు ఆధారం పర్యావరణమేనని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత గా మొక్క నాటి సంరక్షించాలన్నా రు. మొక్కలను నాటడం వల్ల భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీ సాయినాథ్ గౌడ్,ఏపీవో శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి సంరక్షించాలి



**ముధోల్: 25ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ అన్నారు. ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మంగళవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి స్వచ్ఛమైన గాలి కోసం మొక్కలను నాటాలన్నారు. ప్రతి ఒక్కరు వనమహోత్సవంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నాటిన మొక్కలకు క్రమ సంఖ్య లు వేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ కు తెలిపారు. గ్రామంలో చెట్లను నరికితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావిత్ర కోటయ్య, ఉపాధి హామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి: అధికారులకు ఎమ్మెల్యే జారె ఆదేశం



**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగష్టు 25**

అశ్వారావుపేట: సానుకూలంగా పరిష్కరించేందుకు అవకాశం ఉన్న ప్రజా సమస్యల అర్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచవద్దని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. గండుగలపల్లిలోని తన నివాస ప్రాంగణంలో నిత్యం నిర్వహించే ప్రజా సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు.

**అర్జీల స్వీకరణ – తక్షణ చర్యలు:**

అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నుంచి వచ్చిన అర్జీదారులతో శాసనసభ్యులు నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పరిష్కరించగలిగే సమస్యలపై సంబంధిత అధికారులతో దూరవాణి ద్వారా మాట్లాడి, వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**నిర్ణీత వ్యవధిలోనే సమస్యల పరిష్కారం:**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్ణీత సమయపరిమితిలోనే అర్జీలను పరిష్కరించి బాధితులకు ఉపశమనం కలిగించాలని సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



తానూర్:25ఆగస్టు(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా వనమహోత్సవం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో శ్రీధర్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వనమహొత్సవం కార్యక్రమం భాగంగా మంగళవారం భోంద్రట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రవీందర్ పాటిల్, విద్యార్థులు, గ్రామ పెద్దలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు. నాటిన మొక్కలను నిరంతరం సంరక్షిస్తూ వాటి ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపివో,టీఏ, కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలు బాకలో వన మహోత్సవ కార్యక్రమం

-పల్లె ప్రకృతి వనం నందు మొక్కలు నాటిన సర్పంచ్

-పూజారి ఆదిలక్ష్మి

వెంకటాపురం.( నూగురు). ఆగస్టు. 25 . తెలంగాణ పత్రిక :





వెంకటాపురం మండలం ఆలు బాక గ్రామపంచాయతీ పరిధిలోని బృహత్ పల్లె ప్రకృతి వనం నందు వన మహోత్సవం కార్యక్రమ ము నిర్వహిం చడం జరిగిన ది మండల పంచాయతీ అధికారి బొగ్గ నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెం పొందించడం మరియు భవిష్యత్ తరాల కు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావ రణాన్ని అందించాలనే ఉద్దేశంతో నిర్వహించే కార్యక్రమం. ఆలు బాక సర్పంచ్. పూజారి ఆదిలక్ష్మి మాట్లాడు తూ మొక్కలు నాటడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడం, వర్షపాతం పెంపొందించడం, భూసారాన్ని కాపా డటం, జీవవైవిధ్యాన్ని పరిరక్షిం చడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతా యి. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలయ్య పంచాయతీ కార్యదర్శి వినోద్ ఫీల్డ్ అసిస్టెంట్ ధనలక్ష్మి ఉపాధి హామీ పథకం కూలీలు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వన మహోత్సవం



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 25:

ఏటూరునాగారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం అటవీశాఖ సహకారంతో మంగళవారం ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్పీ మనన్ భట్ ఎఫ్డీవోఎస్. రమేష్, ఏం ఆర్ వో జగదీశ్వర్, ఎంపిడివో శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ బి. రేణుక, సిఐ జె. సూర్య ప్రకాష్, ఎఫ్ ఆర్ వో పంజాల భాస్కర్, ఎస్సై బి. మహేష్ తదితరులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, ఏటూరునాగారం ఆత్మ కమిటీ చైర్మన్ కర్ల అరుణ పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ, పోలీస్, గ్రామపంచాయతీ సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్. వెంకటయ్య, సిబ్బంది, పాత్రికేయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణపాయ స్థితిలో ఉన్న రోగులకు సీఆర్ఆర్టీ వరం

-కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ రాంచందర్ వెల్లడి

జగిత్యాల టౌన్, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):



అవయవాల పనితీరు దెబ్బతిని ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులకు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంట్ (సీఆర్ఆర్టీ) ఆధునిక ప్రాణరక్షక చికిత్సగా నిలుస్తోందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఈ చికిత్స ఆశాకిరణంగా మారుతోందని వారు వెల్లడించారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో సీఆర్ఆర్టీ యంత్రం పనితీరు వినియోగం ప్రయోజనాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడాతు తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు ఒక్కసారిగా దెబ్బతినడం సాధారణమేనని అలాంటి సమయంలో సాధారణ డయాలసిస్‌ను తట్టుకునే పరిస్థితి చాలామందికి ఉండదని వైద్యులు తెలిపారు. అలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సీఆర్ఆర్టీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ అత్యాధునిక యంత్రం ద్వారా రోగికి అవసరమైన బీపీ మందులను కొనసాగిస్తూ 24 గంటల పాటు నిరంతరాయంగా డయాలసిస్ నిర్వహించవచ్చని వివరించారు. దీంతో శరీరంలోని వ్యర్థ పదార్థాలు విషతుల్యాలు, అదనపు ద్రవాలు క్రమంగా తొలగిపోవడంతో రోగి శరీరంపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. సీఆర్ఆర్టీ చికిత్స వల్ల గుండె ఊపిరితిత్తులు కాలేయం వంటి కీలక అవయవాలపై అదనపు భారం పడకుండ కాపాడటంతో పాటు అవి తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు అవకాశం పెరుగుతుందని వైద్యులు వెల్లడించారు. రోగి శారీరక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నిరంతరాయంగా చికిత్స అందించడం ఈ విధానంలోని ప్రత్యేకత అని తెలిపారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో సీఆర్ఆర్టీ యంత్రాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటి వరకు పలువురు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులను వైద్య బృందం సమిష్టి కృషితో కాపాడగలిగామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సరైన చికిత్స అందించడం నిపుణుల పర్యవేక్షణలో ఆధునిక వైద్య సాంకేతికతను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రాణపాయ పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదిస్తే రోగిని కాపాడే అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, చంద్రశేఖర్, మహేష్, అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

# పంటకుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి







-వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి.

-మంత్రి సీతక్క.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 25:

పంట కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని, వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.

మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య, ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మితో కలిసి మంత్రి దనసరి అనసూయ సీతక్క , ఉపాధి హామీ పనులు, పంటకుంటల నిర్మాణం, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, నూతన చేయూత పింఛన్ల మంజూరు, వన మహోత్సవం తదితర అంశాలపై అన్ని జిల్లాల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.32 కోట్ల మొక్కలు నాటి 86 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించాలని సూచించారు. మొక్కలకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రహదారుల వెంట చేపట్టిన మొక్కల పెంపకంలో రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని తెలిపారు. వన మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర యినట్లు భావించకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, నూరు శాతం మనుగడ సాధించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే పని అందేలా చర్యలు తీసుకోవాల న్నారు. కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో తగినన్ని పనుల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచిం చారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించడంతోపాటు ఎన్ఎంఎ ంఎస్ విధానంలో కూలీల హాజరు నమోదును ప్రతిరోజూ పర్యవేక్షించాలని తెలిపారు. మంజూరైన పంటకుంటల పనులను వెంటనే ప్రారంభించి, ఉపా ధి కల్పనతోపాటు నీటి సంరక్షణకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశిస్తూ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌లు, పంటకుంటలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, నీటి సంరక్షణ, జీవనోపాధికి ఉపయోగపడే ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరిగేలా ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ రవీందర్, డీపీఓ వెంకయ్య, డిప్యూటీ సీఈఓ, ఏపీడీ, డీపీఎం, ప్లాంటేషన్ మేనేజర్, డీఆర్‌పీ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన తంప్లూర్ రోడ్డు

-ప్రజల అవస్థలు.. దారిపొడవునా గుంతలేలి

-ప్రభుత్వాలు మారుతున్న ప్రజల అవస్థలు తీరడం లేదు

-ప్రయాణం సాగేదెలా ప్రజల ఆవేదన?

తెలంగాణ పత్రిక టేక్మాల్ :25. ఆగస్టు



టేక్మాల్ మండలం తంప్లూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారిపొడవునా ఏర్పడిన గుంతలు, రోడ్డుపై కనిపిస్తున్న గుంతలతో వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. కొన్ని ఏళ్లుగా ఈ రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రహదారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా తంప్లూర్ రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు రహదారి పరిస్థితిని పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చడం కాకుండా నాణ్యమైన రహదారి నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులకు చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

తానూర్:25ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండలంలోని మహాలింగి గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ఎల్ వో) డ్రీమ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిపిన ర్యాలీలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పాటిల్ పాల్గొని మాట్లాడుతూ.. పిల్లలను పనిలో పెట్టుకోవద్దని బడిలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ పాటిల్, ఉప సర్పంచ్ యోగేష్, జడ్పీ వైస్ చైర్మన్ బాషెట్టి సాగర బాయి రాజన్న ,మాజీ జడ్పిటిసి ఉత్తం బాలేరావ్, గ్రామ సెక్రెటరీ గంగాధర్, విడిసి అధ్యక్షులు పండరి, ఉపాధ్యక్షులు రమేష్, ప్రధానోపాధ్యాయురాలు నవనీత, సంస్థ ప్రతినిధి కాస దత్తు ,గ్రామస్థులు పోషకులు , విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి.**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25:**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం -- పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ములుగు కలెక్టరేట్ (ఐడి ఓ సి) నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి



ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి ఎఫ్ ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలు వేగంగా పరిష్కరించాలి : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**కొత్తగూడెం, ఆగస్టు 25: (తెలంగాణ పత్రిక)**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ, పునరావాస ప్యాకేజీ (ఆర్ అండ్ ఆర్) సమస్యలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా నుంచి ఐడీఓసీ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రాజెక్టుల వారీగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులు, అటవీ అనుమతుల సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను చీఫ్ ఇంజినీర్లు సవాల్ గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయాలని, పెండింగ్ అవార్డులను వెంటనే పాస్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులను అర్హులైన లబ్ధిదారులకు, రైతులకు సకాలంలో, న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా అవరోధాలు ఉంటే నేరుగా తన దృష్టికి లేదా నీటిపారుదల శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి అర్హులైన రైతులు, నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చూడాలని, ప్రాజెక్టు పనులకు భూసేకరణ అడ్డంకి కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల, భూసేకరణ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ లడాయి

**-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు కిసాన్ మోర్చా నేతల సంఘీభావం**

**నంగునూరు, ఆగస్టు 25(తెలంగాణ పత్రిక):**

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు చేపట్టిన 48 గంటల దీక్షకు సిద్దిపేట జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నేతలు సంఘీభావం తెలిపారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, నాయకులు కటుకూరి భూపాల్ రెడ్డి, తోట సమ్మయ్య మంగళవారం హైదరాబాద్ వెళ్లి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను




ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో అనేక మంది విద్యార్థులు కళాశాలల నుంచి తమ సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించడంలో



నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు.

## గురుకులలో విద్యార్థులతో పనులు చేయిస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 25: (తెలంగాణ పత్రిక):-**



మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్‌లో విద్యార్థులతో యాజమాన్యం పనులు చేయిస్తున్నారంటూ పలు విద్యార్థి సంఘాల నుంచి ఫిర్యాదులు అందడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మోడల్ స్కూల్‌తో పాటు పలు గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాస్టల్, పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో పనులు చేయిస్తున్నారన్న ఆరోపణలపై యాజమాన్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యాభ్యాసం, ఆరోగ్యం, భద్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు. విద్యార్థులు చదువుకోవడానికి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి పాఠశాలలు, గురుకులాలకు వస్తారు. వారితో ఎలాంటి పనులు చేయించడం సహించేది లేదు. విద్యార్థులతో పనులు చేయించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల హక్కులు, సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ ఉండదు" అని ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులను అధికారులు, యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యాసంస్థల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనను ఉపేక్షించబోమని అన్నారు.

## భూముల రీ సర్వే చేయాలి

**-వివరాలు పక్కాగా నమోదు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు -25**



భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి.. అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దు సర్వే పూర్తి అయిందని, ప్రస్తుతం ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు. బోర్ వెల్ రీచార్జ్ పనుల పరిశీలన గంభీరావుపేట మండలం గజ సింగవరంలో గ్రామ బోర్ వెల్ వద్ద రీచార్జ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న రైతులు, గృహ నిర్మాణదారులు బోర్ వెల్ రీచార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏడీ సర్వే శ్రీనివాస్, ఎంపీడీఓ రాజేందర్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# బాలికల హాస్టల్ లో విద్యార్థులతో బ్రేక్ ఫాస్ట్ చేపిస్తున్న ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

**మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 25:(తెలంగాణ పత్రిక):-**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన గురుకులాలు మోడల్ స్కూల్ లలో చదువుకుంటున్నారు. దేవుడు వరమిచ్చిన పూజారు కనికరించలేదని రీతిలో ప్రభుత్వాలు నాణ్యమైన మెనూతో భోజనం అందించాలని అనేక మార్లు చెప్పిన కిందిస్థాయిలో ప్రిన్సిపాల్ నాణ్యమైన




భోజనం అందించకపోవడం కాకుండా విద్యార్థులతో చపాతీలు పూరీలు చేస్తున్న సంఘటనను తప్పుపట్టారు. సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్న బీసీ గురుకుల జిల్లా అధికారి ఆర్ సి ఓ పాఠశాలను సందర్శించి విషయాన్ని తెలుసుకోకపోవడం అంటే ఆర్ సి ఓ విధులు పట్ల ఏ రకంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. కావున తక్షణమే ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వీరన్న, ఎస్ఎఫ్ఐ నాయకురాలు లోహి రూన్సీ వెంకటేష్, పాల్గొన్నారు.

## జంగారెడ్డిపల్లిలో ఘనంగా వన మహోత్సవం

ఇల్లంతకుంట ఆగస్టు 25 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల జంగారెడ్డిపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పండుగ సునిత-తిరుపతి ఆధ్వర్య ంలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమ ంలో భాగంగా మొక్క లు నాటడంతో పాటు, గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించి గ్రామాన్ని మరింత పచ్చగా మార్చేందుకు కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కామారెడ్డి రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత

కామారెడ్డి ,ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్, రైల్వే టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. దీంట్లో భాగంగా ఎండు గంజాయి పట్టుబడింది. సంబల్‌పూర్ నుంచి నాందేడ్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి రవాణా జరుగుతోందన్న పక్కా సమాచారంతో అధికారులు స్టేషన్‌లో నిఘా పెట్టారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేశారు. తనిఖీలో బ్యాగులో 2 కిలోల చొప్పున నాలుగు ప్యాకెట్లు, మరో కిలో ప్యాకెట్ కలిపి మొత్తం 9 కిలోల గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయని అధికారులు తెలిపారు. పట్టుబడిన నిందితుడిని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కిషన్ పటేల్‌గా గుర్తించారు. తన స్నేహితుడికి ఇచ్చేందుకు తీసుకెళ్తున్నానని నిందితుడు చెబుతున్నప్పటికీ, విక్రయించేందుకే తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని, తదుపరి విచారణ కొనసాగుతోందని ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో ఆర్పీఎఫ్ ఎస్సై జి. వెంకటేశ్వర్లు, ఏఎస్సై పి. రవీంద్రబాబు, సిబ్బంది బయ్యాలు, బాలా సాహెబ్, చంద్రశేఖర్, మీనాక్షి, శివాని, ఎక్సైజ్ ట్రైనీ ఎస్సైలు శ్రీనివాస్, మధు, అనిల్, రచన, సిబ్బంది ఫరీద్, పవన్, బాబు, రాజు, దినేష్, రమ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

-38 మంది పై కేసులు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 38 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా వారికి వారికి రూ. 40,700/- జరిమానా విధించగా మరో ఐదుగురికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వాహనం నడిపే వ్యక్తితో పాటు ఇతర వాహనదారులు, ప్రయాణికుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని స్పష్టం చేశారు.

## వినాయక చవితికి ముందే అద్భుతం ప్రకృతి ఒడిలో విరిసిన 'వెంకయ్య పుష్పం'

కామారెడ్డి ,ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వినాయక చవితి వచ్చిందంటే పల్లెల్లో సందడి మొదలవుతుంది. గణనాథుడి విగ్రహ ప్రతిష్టతో పాటు పూజకు అవసరమైన పుష్పాలు , పత్రాల కోసం వెతుకులాట మొదలవుతుంది. అయితే ఉత్తర తెలంగాణలో వినాయక పూజకు ఒక ప్రత్యేకమైన పుష్పానికి విశిష్ట స్థానం ఉంది. అదే 'వెంకయ్య పుష్పం' నేటి తరానికి పూలంటే అలంకరణే కావచ్చు. కానీ ప్రకృతి మానవాళి కి సంస్కృతి కి అనుసంధానంగా తన ధర్మాన్ని యథాతథంగా కొనసాగించడం విశేషం. యుగాలు గడిచినా కాలాలు, రుతువులను మానవాళికి గుర్తు చేస్తూనే ఉంది. పెరిగిన సాంకేతికత, ఉరుకుల పరుగుల జీవితంతో విస్మరిస్తున్న విషయాలను ప్రకృతి స్మరింపజేస్తుందనడానికి ఈ వెంకయ్య పుష్ప వికాసమే నిదర్శనం. 'వెంకయ్య పుష్పాన్ని అగ్నిశిఖ అనే శాస్త్రీయ నామం వ్యవహారంలో ఉంది. ఎరుపు, పసుపు రంగుల కలయికతో అగ్నిజ్వాలలను తలపించే ఈ అందమైన పుష్పం ఆగస్టు నెలలో వచ్చే వినాయక చవితి కి ముందు పూసి వినాయక చవితి వస్తుంది అనే సంకేతాన్నిస్తుంది. అరుదుగా కనిపించే ఈ పుష్పానికి మార్కెట్లో పండుగ రోజు డిమాండ్ భలేగా ఉంటుంది.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ

– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):





గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా రేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గొల్లపల్లి మండలంలో 34 రేషన్ షాపుల పరిధిలో సుమారు 17 వేల రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై ముందస్తు చర్యలు చేపట్టాలి

-నీటి పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.
-పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికల రూపొందించాలి.
-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సంజయ్ జాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 25





రాష్ట్రంలో నెలకొన్న సీజనల్ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం, ఈ నెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక రంగ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని, తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుతో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎస్ సూచించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 30న నిర్వహించనున్న నీటి పీజీ ప్రవేశ పరీక్షకు పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, భద్రత, రవాణా తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ టూరిజం 2047 పాలసీలో భాగంగా జిల్లాల్లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను గుర్తించి మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పరిశుభ్రత, పర్యాటకుల సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు. స్పిరిచువల్, హెరిటేజ్, ఎకో, క్రాఫ్ట్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలో గుర్తించిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి తెలంగాణ బ్రాండ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేందుకు కృషి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, నీట్ పీజీ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సునీత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

-జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలి.
-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25:





జిల్లాలోని చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా చిత్తడి నేలల కమిటీ చైర్మన్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చిత్తడి నేలల గుర్తింపు, సర్వే, హద్దుల నిర్ధారణ, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తడి నేలలు, జలవనరుల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని జలవనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి విస్తీర్ణం, హద్దులకు సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే, హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర నివేదికను రాష్ట్ర చిత్తడి నేలల ప్రాధికార సంస్థకు పంపించాలని ఆదేశించారు. జలవనరుల పరిశీలనలో నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖలు ప్రధాన బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పురపాలక, కాలుష్య నియంత్రణ మండలి, మత్స్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వ యం లోపించకుండా క్షేత్రస్థాయి పనులను వేగవం తం చేయాలని ఆదేశించారు. ప్రతి జలవనరును స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి పి ఓ వెంకయ్య, డి ఏ ఓ సురేష్ కుమార్, జిల్లా ఉద్యానవ శాఖ అధికారి సంజీవరావు, డి ఆర్ డి ఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

-మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు.
-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 25:





పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా మంగళవారం గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ పైలాన్ ఆవరణలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్‌డీఓ సత్తయ్య, జాకారం సర్పంచ్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31 గడువు సమీపిస్తున్న రేషన్ బియ్యం ఏది

-పాపన్నపేట ఎఫ్ సి ఐ గోదాంలో డీలర్లకు తిప్పలు!
-గడువు దగ్గర పడుతున్న అందని బియ్యం..
-బస్తాల్లో తూకం తక్కువగా వస్తోందని డీలర్ల ఆరోపణ

పాపన్నపేట, ఆగస్టు 25:(తెలంగాణ పత్రిక)

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోందని, గడువు సమీపిస్తున్న తమ రేషన్ షాపులకు పూర్తిస్థాయిలో బియ్యం చేరడం లేదని పాపన్నపేట, టేక్మాల్ మండలాలకు చెందిన పలువురు రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాపన్నపేట మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ ఎఫ్ సి ఐ గోదాం వద్ద బియ్యం పంపిణీ తీరుపై డీలర్లు పలు ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తెల్ల రేషన్ కార్డుదారులకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని సకాలంలో అందించాలని ఆదేశించినట్లు డీలర్లు తెలిపారు. ఆగస్టు 31లోగా బియ్యాన్ని పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా.. గడువు సమీపిస్తున్నప్పటికీ కొన్ని గ్రామాల రేషన్ షాపులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో బియ్యం చేరలేదని పేర్కొన్నారు. పాపన్నపేట ఎఫ్ సి ఐ గోదాం నుంచి పాపన్నపేట, టేక్మాల్ మండలాలకు చెందిన రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా అవుతోంది. అయితే బియ్యం సరఫరాలో తమకు నచ్చిన గ్రామాలకు చెందిన డీలర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ కొందరు





డీలర్లు గోదాం ఇన్చార్జి పై ఆరోపణలు చేశారు. అన్ని రేషన్ షాపులకు సమానంగా క్రమ పద్ధతిలో బియ్యం సరఫరా చెయ్యాలని కోరుతున్నారు.

**-డీలర్ల పై కార్డుదారుల ఒత్తిడి**

బియ్యం సకాలంలో రేషన్ షాపులకు చేరకపోవడంతో గ్రామాల్లో రేషన్ కార్డుదారుల నుంచి తమపై ఒత్తిడి పెరుగుతోందని డీలర్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో బియ్యం పంపిణీ చేయాల్సిం ఉండగా గోదాం నుంచి సరఫరా ఆలస్యం కావడం వల్ల తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. మరోవైపు గోదాంకు లారీల ద్వారా వచ్చిన బియ్యం బస్తాలను తూకం వేసే విషయంలోనూ లోపాలు ఉన్నాయని కొందరు డీలరు ఆరోపిస్తున్నారు. 50 కిలోలు ఉండాల్సిన బియ్యం బస్తాల్లో ఒకటి నుంచి రెండు కిలోల వరకు తక్కువగా వస్తున్నాయని వారు చెబుతున్నారు. ప్రతి బస్తాకు తూకం వేసి మాత్రమే తమకు అందజేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

**-బియ్యం తుకంపై అధికారుల దృష్టి సారించాలని డిమాండ్**

రేషన్ బియ్యం పేదలకు నేరుగా చేరే ప్రభుత్వ సరుకులు ఎలాంటి అనుమానాలకు చావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని డీలర్లు కోరుతున్నారు. గోదాంలోకి వచ్చే బియ్యం బస్తాలను డీలర్లకు పంపిణీ చేసే సమయం లోనూ తుఖం వేసి రికార్డులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. గడువు తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, పౌరసరాఫరాల శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పాపన్నపేట ఎఫ్ సి ఐ గోదాం పరిస్థితి పరిశీలించాలని డీలర్లు కోరుతున్నారు. పెండింగ్లో ఉన్న బియ్యాన్ని వెంటనే అన్ని రేషన్ షాప్ లకు సరఫరా చేసి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**-గోదాం ఇన్చార్జి వివరణ**

ఈ ఆరోపణలపై పాపన్నపేట ఎఫ్ సి ఐ గోదాం రీఛార్జి నరసింహారావును వివరణ కోరగా.. బియ్యం పంపిణీలో తమ వైపు ఎలాంటి పొరపాటు లేదని తెలిపారు. నిబంధనల ప్రకారం బియ్యం సరఫరా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి, డీలర్లకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

-అండగా 1987--88 పదో తరగతి విద్యార్థులు

నంగునూరు, ఆగస్టు 25(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన భోజనకారి నాగరాజు ఇటీవల ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో నాగరాజు మిత్రులు మానవత్వంతో ముందుకు వచ్చి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితిని తెలుసుకున్న 1987--88 సంవత్సరంలో



నాగరాజుతో కలిసి పదో తరగతి చదువుకున్న ఆయన మిత్రులు స్పందించారు. తమ వంతు సహాయంగా రూ.31,000లను సేకరించారు. ఈ డబ్బులను నంగునూరుకు చెందిన వల్లపురెడ్డి రాంరెడ్డి, జాగీరు ఎల్లాగౌడ్, దేవులపల్లి నర్సింగరావు మంగళవారం నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. నాగరాజుతో తమకున్న స్నేహబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబానికి భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న 1987--88 పదో తరగతి బ్యాచ్ మిత్రులను పలువురు అభినందించారు.

# పాఠశాల సముదాయ సమావేశం లను సందర్శించిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్

కరీంనగర్ జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 25

ఈరోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పాఠశాల సముదాయ సమావేశలు నిర్వహించడం జరుగుతున్న క్రమంలో తిమ్మాపూర్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఎల్ ఎండి కాలనీ పాఠశాల సముదాయ సమావేశంలో భాగంగా తెలుగు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ రెండు సబ్జెక్టులను జిల్లా అకాడమీ మానిటరింగ్ కోఆర్డినేటర్ శ్రీ అశోక్ రెడ్డి గారు సందర్శించారు ముందుగా ఫిజికల్ డైరెక్టర్ పాఠశాల సముదాయ సమావేశం ఉద్దేశించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది మన గవర్నమెంట్ పాఠశాలల స్ట్రెంత్ పెంచాలి అలాగే ప్రతిరోజు ప్రేయర్ లో ఎట్లా ఉండాలి క్రమశిక్షణ గురించి పూర్తిగా వివరించాలి విద్యార్థిని విద్యార్థులకు ఆటల గురించి పూర్తిగా అవగాహన చేయించాలి ప్రత్యేకంగా ఇండివిజువల్ గేమ్స్ గురించి ఎక్కువ ప్రాధాన్యత గురించి చెప్పాలి తర్వాత రెండవ పాఠశాల సముదాయం తెలుగు సబ్జెక్టు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల లకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది మన పాఠశాలకు వచ్చే విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కావున వారికి సామాజిక విలువలను



మరియు సమాజంలో ఏ విధంగా ఉండాలి ఏ విధంగా ఉండకూడదు అనేది స్పష్టంగా విద్యార్థులకు నేర్పించాలి ముఖ్యంగా తెలుగు ప్రాముఖ్యత గురించి కవుల గురించి కవులు రాసిన గ్రంథాల గురించి వివరించాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి శ్రీనివాస్ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంతాజ్ ఫాతిమా, డి ఆర్ పి లు కే సమ్మయ్య గారు, జె నరసయ్య గారు, కె సత్యనారాయణ గారు, సవిత గారు, తెలుగు సబ్జెక్టు టీచర్లు తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం, మండలాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ సంబంధించిన టీచర్లు తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం, మానకొండూర్, మరియు కరీంనగర్ అర్బన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

-వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు: ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక):

మండలం గూడెప్పాడు గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు వన మహోత్సవ కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమలాపురం రమేష్ , రేవూరి జలంధర్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కక్కెర్ల రాజు, చిదురాల శ్రీనివాస్ రెడ్డి , సత్యనారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయి బిజెపి లడాయి నిరాహార దీక్షలో పాల్గొన్న మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడుబైండ్ల సత్యనారాయణ

పాపన్నపేట,ఆగస్టు 25:(తెలంగాణ పత్రిక):



భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తలపెట్టిన ఫీజు బకాయి బీజేపీ లడాయి కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ పాల్గొని సంఘీభావం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. దీక్షలో కిసాన్ మోర్చా కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో పాల్గొన్నట్లు ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు బకాయిలు విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని ఎడల బిజెపి పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరుగుతుందనీ ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీ ఆకుల ప్రభాకర్, శ్యామ్,రమేష్, ఉపాధ్యక్షుడు రాజు, శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు చంద్రన,కార్తీక్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బాల్ లింగం,శ్రీకాంత్ మెదక్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు గోవిందరాజు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వన మహోత్సవం మొక్కలు నాటిన సర్పంచ్

ఓదెల ఆగస్ట్ 25 తెలంగాణ పత్రిక



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహో త్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ మొక్కలు నాటడం కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత అని మొక్కలు నాటడం వల్ల సమతుల్యత కాపాడడమే కాకుండా ప్రకృతి వర్షాలు పోవడానికి దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమూల్య తోపాటు వార్డు సభ్యులు నవీన్ సి ఏ స్వప్న తోపాటు తదితరులు పాల్గొన్నారు

# తండ్రి ప్రేమ కోసం కూతురు ఆమరణ దీక్ష - భద్రాచలంలో కలకలం

భద్రాచలం, ఆగస్టు 25:

కన్నతండ్రి ప్రేమ కోసం కూతురు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఘటన భద్రాచలంలో చర్చనీయాంశంగా మారింది. తన సోదరుడికి ఇస్తున్న ప్రేమ తనకు ఇవ్వడం లేదని, కుటుంబానికి దూరం చేస్తున్నారని కూతురు ఆరోపిస్తోంది. ఆస్తి తనకు ముఖ్యం కాదని, తండ్రి తనను కూతురిగా గుర్తించి సమానంగా ప్రేమించాలని ఆమె కోరుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

**పదేళ్లుగా వివాదం:**

ఈ కుటుంబంలో గత పదేళ్లుగా గొడవలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. భార్య విజయలక్ష్మిని భర్త దూరంగా ఉంచుతున్నారని, ఆస్తిలో న్యాయమైన వాటా ఇవ్వడం లేదని ఆమె వర్గం చెబుతోంది.

**ప్రధాన ఆరోపణలు:**

1. కొడుకు, కూతురు మధ్య వివక్ష చూపుతున్నారని కూతురు ఆరోపణ. 2. రాజకీయ పలుకుబడి ఉందని, అందుకే కుటుంబ సమస్యలను పట్టించుకోవడం లేదని కుటుంబ సభ్యుల ఆరోపణ. 3. కూతురితో దుర్భాషలాడుతున్నారనే ఆరోపణ. స్థానికుల డిమాండ్: ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, మహిళా సంక్షేమ శాఖ, పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇవన్నీ ఒకవైపు వినిపిస్తున్న ఆరోపణలే.




వీటిపై తండ్రి వైపు వివరణ కూడా రావాల్సి ఉంది. పూర్తి నిజాలు విచారణలో తేలాల్సి ఉంది.

# చెట్టు పెట్టడమే కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత

-వన మహోత్సవం కార్యక్రమంలో సర్పంచ్

ఓదెల అరెస్ట్ 25 తెలంగాణ పత్రిక



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలు నాకడమే కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత అని మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా ప్రకృతి వర్షాలు కురవడానికి దోహదపడుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుంక భాస్కర్, ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్, మాకోటి ఓదెలు, ఫీల్డ్ అసిస్టెంట్ పర్వతాలు యాదవ్, బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముప్పు రాకేష్, బేరం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్




తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు25):

మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిలాద్ ఉన్ నబీ అంటే ప్రవక్త పుట్టినరోజు అని అర్థమని మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు నాడు మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన బోధనలు, మానవత్వం, ప్రేమ, కరుణ, సహనం, నిజాయితీ, సోదరభావాన్ని అనుసరిస్తూ ప్రతిఒక్క ముస్లిం నిజజీవితంలో తప్పక పాటించాలని ఖాజా గౌస్ సూచించారు. మిలాద్ ఉన్ నబీ పండుగను శాంతియుత వాతావరణంలో కుటుంబసభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని అల్లా ఆశీస్సులు ముస్లిం సోదర సోదరీమణులతో పాటు ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



మాడుగులపల్లి//నల్గొండ//ఆగస్టు 25:(తెలంగాణ పత్రిక):-

వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ స్కూల్ లో ప్లాంటేషన్ కార్యక్రమం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణం అందించి అందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడంతోపాటు పట్టణం గ్రామాల ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నరేష్, ఎంఎస్ఓ సాహితి, ఎస్ఎస్ పి డి నరసింహారావు, ఎంపీడీవో వంశీధర్, ఎంఈఓ వెంకటమ్మ, ఏవో శివరాంకుమార్, ఎంటిఓ సంగీత, ఏపీఓ శ్రీనివాసరెడ్డి, ఎస్ ఓ సునీత, కేజీవీపీ స్కూల్ మిషన్ ఫౌండేషన్ సూపర్వైజర్ శ్రవణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామ సభలకు ప్రాధాన్యత ఇవ్వాలి

-మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేసిన గోండ్వాన సంక్షేమ పరిషత్...

-పిసా గ్రామ సభల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

వెంకటాపురం. (నూగురు). ఆగస్టు 25. తెలంగాణ పత్రిక



షెడ్యూల్ ప్రాంతాలలో పిసా గ్రామ సభలకే ప్రాధాన్యత ఇవ్వాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ డిమాండ్ చేశారు.ఏజెన్సీలో పిసా గ్రామసభల ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా 1/70కి విరుద్ధంగా అక్రమ వలసదారులకు ఇంటి పన్నులు,ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని ఎంపీడీవో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గొండ్వా నా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతాలలో పీసా చట్టం ప్రకారం గ్రామ సభలను నిర్వహించి, గిరిజనులకు స్వయం పాలన మరియు స్థానిక వనరులపై పూర్తి అధికారాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు.పీసా గ్రామ సభల ముఖ్యమైన అధికారాలు ఉంటాయని,ఆదివాసి భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటం మరియు కోల్పోయిన భూమిని వెనక్కి తీసుకోవడం. చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై పూర్తి యాజమాన్య హక్కులు కలిగి ఉంటాయని అన్నారు.గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు, ప్రాజెక్టులకు మరియు లబ్ధిదారుల ఎంపికకు పీసాగ్రామ సభ ఆమోదం తప్పనిసరి ఉండాలని అధికార యంత్రాంగానీకి తెలియజేశారు. 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేత రుల భూములు విక్రయాలపై అలాగే వారి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేసి,ఇంటి పన్నులు నియంత్రణ చేయాలని కోరారు.ఆంధ్ర ప్రాంతం నుండి వలస వస్తున్న గిరిజనేతరులకు ఎలాంటి హక్కు కలిగించ వద్దని, వారికి ఎలాంటి కాంట్రాక్ట్ పనులు తీర్మానం చేయకూడదని,ఆ కాంట్రాక్ట్ వర్క్ కేవలం ఆదివాసి లకే కేటాయించాలని వెంకటాపురం మండలం సర్పంచులనీ కోరారు.వలస నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,ఏజెన్సీ గ్రామంలోని సామాజిక వనరుల నిర్వహణ బాధ్యత పిసాగ్రామ సభదే అని తెలిపారు.రాబోయే రోజుల్లో పిసా గ్రామసభ ముఖ్య ప్రాధాన్యత ఉండాలని,లేని పక్షంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా మరియమ్మ ఆలయ 3వ. వార్షికోత్సవం

-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక 25.





కోటగిరి మండల కేంద్రంలోని సంఘమిత్ర కాలనీలో మరియమ్మ ఆలయ మూడవ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్థానిక సర్పంచ్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు గ్రామ ప్రజల కొరకు స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ.....అమ్మవారి కరుణ కటక్షములతో గ్రామంలోని ప్రజలు యువకులు రైతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులందరూ అభివృద్ధి చెంది సంతోషంగా ఉండాలని మరియమ్మ మాతకు కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ పర్ల మధుకర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మండల కమిటీ అధ్యక్షులు కొందాపూర్ పోశెట్టి కి పేగులాలయ్యకు సర్పంచ్ బర్ల మధుకర్ ఆలయ కమిటీ ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి కన్నం దావులయ్య ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కొందాపూర్ పోశెట్టి పేగు లాలయ్య కన్నం సాయిలు అస్గుల గంగారం జెండా పోశెట్టి అస్గుల విజయ్ కన్నం శ్రీనివాస్ అబ్బయ్య ఆలయ కమిటీ సభ్యులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాపూర్ లో కాంగ్రెస్ నూతన గ్రామా కమిటీ ఏర్పాటు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 25



చిన్న శంకరంపేట మండల లోని ఖాజాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా సర్పంచ్ బాలస్వామి, ఉప సర్పంచ్ పెద్ద అక్బర్,తిగుళ్ల బిక్షపతి, మంచోళ్ళ ప్రభాకర్ చారి, పోచయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ చిన్న అక్బర్, ఉపాధ్యక్షులుగా దిడ్డి సంతోష్, బుస అశోక్, కార్యదర్శిగా మన్నె పోచయ్య, కోశాధికారిగా దిడ్డి యాదగిరి, సంయుక్త కార్యదర్శిగా ముచర్ల స్వామి, బాషిపల్లి లక్ష్మి, సోషల్ మీడియా బాధ్యులుగా కర్రే శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా మంగలి శ్యామ్ లు, కార్యవర్గ సభ్యులుగా... కుంట సత్తయ్య తిగుళ్ల బాలయ్య రూపుల నర్సింలు, ఆకారం పకీరయ్య, బషీపల్లి, ఆంజనేయులు, బోడ మల్లయ్య, మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అఖిల్, బొమ్మ బాలేశం, మహమ్మద్ లియాకత్, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అక్బర్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, సహకారంతో ఖాజాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఖాజాపూర్ గ్రామ అభివృద్ధికి పాటుపడి పని చేస్తామని, తమపై నమ్మకంతో గ్రామ కమిటీ లో అవకాశం కల్పించిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు



# పిల్లి శ్రీనివాస్ యాదవుకు ఒగ్గు కథ కళాకారుల సర్టిఫికెట్ అందజేత

ఓదెల ఆగస్టు 25 తెలంగాణ పత్రిక



ఓదెల మండలంలోని భీమరి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గల చిన్న కొమిర గ్రామానికి చెందిన ఒగ్గు కథ కళాకారుడు పిల్లి శ్రీనివాస్ యాదవ్ కు ఒగ్గు కథ కళాకారుల సర్టిఫికెట్ తో పాటు 3 వేల రూపాయల నగదు బహుమతి చెక్కును అందించారు ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో ఘనంగా ఒగ్గు కథ యూనివర్స్ 2025 అన్సర్ రాష్ట్ర స్థాయి పురస్కార ప్రధాన కార్యక్రమం హైదరాబాదులో నిర్వహించారు తెలంగాణ జానపద కళా వారసత్వంలో విశిష్ట స్థానం కలిగిన ఒగ్గు కథ కళారూపానికి కళాకారులకు గౌరవం కల్పించే ఉద్దేశంతో ఒగ్గు కథ యూనివర్స్ 2025 అన్సర్ కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 25 మంది తోపాటు పిల్లి శ్రీనివాస్ కు కూడా సర్టిఫికెట్ నగదు బహుమతి చెక్కును అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి ప్రొఫెసర్ వెంకటరమణ డైరెక్టర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజ మైండ్ హోటల్ మేనేజ్మెంట్ తెలంగాణ ప్రభుత్వం మేచినేని శ్రీనివాసరావు చైర్మన్ శ్రీకో ప్రాజెక్ట్ డాక్టర్ కుమారస్వామి జి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆర్ట్స్ హైదరాబాద్ సింగపూర్ రాజకుమార్ సెలక్షన్ కమిటీ డాక్టర్ జ్యోతి రెడ్డి తోపాటు కళాకారులు కవులు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు

ఓదెల, ఆగస్టు 25:తెలంగాణ పత్రిక



ఓదెల మండలం కనగర్తి గ్రామ పరిధిలోని కందులపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి. మరియు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ కుమారుడు అభిలాష్--రోషిణి వివాహ రిసెప్షన్ వేడుకలు మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ రిసెప్షన్‌కు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులతో పాటు పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, వివిధ వర్గాల ప్రము ఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీలు వేముల రామ్మూర్తి, గోపగాని సారయ్య గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయ ణరెడ్డి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కొలనూరు మాజీ సర్పంచ్ దిల్లీ శంకర్, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, మల్లన్నగుడి చైర్మన్ చీకట్ల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు జూనియర్ కాలేజీలో మెగా ప్లాంటేషన్

**-పచ్చదనం పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భవిష్యత్తును కాపాడుదాం**
**-నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్**

**నంగునూరు, ఆగస్టు 25(తెలంగాణ పత్రిక):**

పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నంగునూరు సర్పంచి సనాదుల బాలపోచయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ పిలుపునిచ్చారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి సనాదుల బాలపోచయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు కె.శివకోటి తదితరులు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. పచ్చదనం పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భవిష్యత్తును కాపాడుదామన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి



సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. నంగునూరు ప్రాంతాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి, వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలన్నారు. మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవులపల్లి నర్సింగరావు, బీనబోయిన అశోక్, రాగుల అశోక్, సిద్రం భాను, సీఏలు జహీర్, స్వప్న, సుజాత, లావణ్యతో పాటు గ్రామస్థాయి సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**- తూనికలు కొలతల జిల్లా అధికారి, మండల ప్రత్యేకాధికారి శివరంజని, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి**

**నంగునూరు, ఆగస్టు 25( తెలంగాణ పత్రిక):**

పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తూనికల కొలతల జిల్లా అధికారి, నంగునూరు మండల ప్రత్యేకాధికారి శివరంజని, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని వెంకటాపూర్, మైసంపల్లి గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, సంతోష్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా



శివరంజని, దేవులపల్లి యాదగిరి, మహిపాల్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మొక్కలను ప్రతి ఇంటికి కనీసం పది చొప్పున అందించి, వాటిని నాటి సంరక్షించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే సమయంలో విద్యుత్ తీగల కింద మొక్కలు నాటకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. భవిష్యత్‌లో చెట్ల పెరుగుదల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అడవులు అంతరించిపోవడం, పచ్చదనం తగ్గిపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని చెప్పారు. దీనివల్ల వర్షపాతం ప్రభావితం అవుతోందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటి వాటిని చిన్నారుల మాదిరిగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఎంపీఓ కనకరాజు, ఏపీఓ రాజబాబు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

**-పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి సంరక్షించాలి**

**నంగునూరు, ఆగస్టు 25(తెలంగాణ పత్రిక):**

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగు పురేందర్, ఉపసర్పంచ్ చిలుకల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యుడు చిలుకల రాజిరెడ్డి, గ్రామ కార్యదర్శి అనితా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెదురు తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి మల్లేశం, పంచాయతీ కారోబార్ పరకాల కనకారెడ్డి, గ్రామస్థులు బండి పరశురాములు, గ్రామ ప్రజలు



పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని కోరారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, పశువుల నుంచి రక్షించడం, అవి పెరిగే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామంలోని ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో అనువైన మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన పంచాయతీ పాలకవర్గం




**తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఆగష్టు 25)**

దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రధాన రహదారి డివైడర్ పై మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, మొక్కలకు నీరు పోస్తూ రక్షించే బాధ్యతను కూడా పంచాయతీ సిబ్బందిచే చేయిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి, పూనెం పోలమ్మ, ధర్మసోతు పద్మ, సిబ్బంది వెంకటేష్, సాయి, సింగ్, రాంబాబు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే గారు వన మహోత్సవ కార్య క్రమమును ప్రారంభించారు



**కరీంనగర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 25**

కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని గ్రామపంచాయతీ పరిధిలో మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క విద్యార్థి మరియు ప్రతి ఒక్క పౌరుని సామాజిక బాధ్యత అని తెలిపారు మొక్కలు నాటడం ఒక్కటే కాదు వాటి సంరక్షణ కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ప్రజలందరూ పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు మరియు ముఖ్యంగా విద్యార్థులందరికీ ఒక సూచన చేయడం జరిగింది. అదేంటంటే ప్రతి ఒక్కరూ మీ ఇండ్లలో కనీసం ఒక ఐదు మొక్కలు నాటాలని తెలియపరచినారు ఈ కార్యక్రమంలో మహాత్మా నగర్ సర్పంచి సంపత్ గారు,ఎల్ ఎం డి కాలనీ ప్రధానోపాధ్యాయులు ముంతాజ్ ఫాతిమా గారు ఫిజికల్ డైరెక్టర్ బన్సీలాల్ గారు,ఎస్ ఏ ఇంగ్లీష్ భాస్కర్ రెడ్డి గారు,మరియు పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**ముధోల్:25ఆగస్టు (తెలంగాణ పత్రిక)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ లు, సిబ్బందితో కలిసి ఎంపీడీవో మొక్కలను నాటారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామాల్లో ఇంటి ఆవరణ, ఖాళీ ప్రదేశాల్లో, చెరువు గట్లపైన ఈత మొక్కలను నాటడం జరిగిందన్నా రు. మొక్కలను నాటడం వల్ల పర్యావరణ సమతుల్యతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ప్రతి ఇంటి ముందర మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ వో శిరీష,తరోడ సర్పంచ్ అరిపొద్దిన్, ఉప సర్పంచ్ రజిత హనుమంత్ రావు,ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన డీఈ

**ముధోల్:25ఆగస్టు(తెలంగాణ పత్రిక)**



మండలంలోని అష్ట గ్రామంలో జరుగుతున్న తాగునీటి పైప్ లైన్ పనులను మిషన్ భగీరథ డి ఈ అరుణ్ మంగళవారం పర్యవేక్షించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీర్చడానికి గ్రామంలోని బోరు మోటర్ ద్వారా పైప్ లైన్ వేయించడం జరిగిందని సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ డిఈకి తెలియజేశారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని సమస్యను తీర్చడానికి ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు అవసరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన డీఈ నీటి సమస్య పరిష్కారానికి లేకుండా చేస్తానని తెలిపారు.

## చర్ల మండలంలో ఘనంగా 'బార్బర్ డే'

-జెండా పండుగ నిర్వహణకు పిలుపు

చర్ల, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):



నాయి బ్రాహ్మణుల ఐక్యతే మన బలమని, వృత్తి గౌరవాన్ని పెంపొందించుకుంటూ సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని నాయి బ్రాహ్మణ సంఘం చర్ల మండల ప్రధాన వక్త గండేటి సూర్యనారాయణ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 16న 'బార్బర్ డే' పురస్కరించుకుని చర్ల మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జెండా పండుగను ఎంతో వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధునిక మానవ సమాజానికి అందాన్ని తీర్చిదిద్దిన అత్యంత గౌరవప్రదమైన వృత్తి క్షౌర వృత్తి అని కొనియాడారు. పెద్దలను గౌరవిస్తూ, యువతకు సరైన మార్గదర్శనం చేస్తూ మన సాంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉదయం 9:00 గంటలకు చర్ల మండల కేంద్రంలో ప్రారంభమయ్యే ఈ జెండా పండుగ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ సోదరులు, యువకులు మరియు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మునగ మొక్కలతో అదనపు ఆదాయం



ముధోల్: 25ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మునగ మొక్కలతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని ముద్గల్ సర్పంచ్ మేకల అనురాధ గణపతి అన్నారు. మండలంలోని ముద్గల్ ఫామ్ లో ఆగ్రో ఫారెస్ట్రీ పథకం కింద ఉచితంగా రైతులకు ఒక్కో రైతుకు 160 మునగ మొక్కలను సర్పంచ్ చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మునగ సాగుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందుతారన్నారు. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం సంపాదించవచ్చు అని సూచించారు. రైతులు ఆగ్రో ఫారెస్ట్రీ విధానాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ జావిద్ పాషా, ఉద్యాన విస్తరణ అధికారి మోహిన్, రైతులు పాల్గొన్నారు.

## చౌదర్‌పల్లిలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

-RSS ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్‌లో కార్యక్రమం




బొంరాస్ పేట్, చౌదరపల్లి (తెలంగాణ పత్రిక):

చౌదర్పల్లి గ్రామంలోని ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్షాబంధన్ పండుగ విశిష్టత, సోదరభావం, ఐక్యత, పరస్పర ప్రేమాభిమానాల ప్రాధాన్యతను నిర్వాహకులు వివరించారు. విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

# హైటెన్షన్ లైన్ కింద అక్రమ నిర్మాణాలు.. అధికారుల మౌనం ఎందుకు

-వార్త వెలువడి రోజులు గడిచినా కదలని యంత్రాంగం

-ఫిర్యాదులు.. ఆధారాలు ఉన్నా చర్యలేవీ లేవా? ప్రజల భద్రతపై నిర్లక్ష్యమా?

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)

హైటెన్షన్ విద్యుత్ లైన్ కింద అక్రమ నిర్మాణాలపై తెలంగాణ పత్రికలో కథనం వెలువడినా సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. జీహెచ్ఎంసీ సర్కిల్--49 పరిధిలోని లింగంపల్లి డివిజన్ సుదర్శన్ నగర్ కాలనీలో హైటెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలో నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలపై గతంలోనే వార్త ప్రచురితమైనప్పటికీ, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు నిర్వహించారా? లేదా? అన్నది స్పష్టంగా తెలియడం లేదు. హైటెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలో నిర్మాణాలు చేపట్టడం కేవలం భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘన అంశమే కాకుండా ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన సున్నితమైన వ్యవహారం. అయినప్పటికీ సంబంధిత శాఖల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వార్త వెలువడినా.. నిర్మాణ పనులు ఆగాయా. హైటెన్షన్ లైన్ కింద ఇప్పటికే ఒక నిర్మాణం ఉండగా, దాని పక్కనే మరో షెడ్డు నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై ఫొటోలు, నిర్మాణ ప్రాంత వివరాలు, ప్లాట్ నంబర్లతో సహా సమాచారం వెలుగులోకి వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వార్తా కథనం ప్రచురితమైన తర్వాతైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్మాణ పనులను నిలిపివేశారా? సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేశారా? నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? హైటెన్షన్ లైన్ భద్రతా పరిధిలో నిర్మాణం జరుగుతోందా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. సుదర్శన్ నగర్‌లో మరో రెండు నిర్మాణాలపై ఆరోపణలు ఇదే ప్రాంతంలో ప్లాట్ నంబర్ 15-15/85, రోడ్ నంబర్ 3-బీ, అలాగే 15-15/200, రోడ్ నంబర్ 4-బీ వద్ద




కూడా అదనపు అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు గతంలోనే వెలువడ్డాయి. ఒకే ప్రాంతంలో వరుసగా నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోతే.. అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ ఎవరి బాధ్యత? నిర్మాణ అనుమతులు పరిశీలించేది ఎవరు? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నారా. స్థానికుల కథనం ప్రకారం అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులకు సంబంధించిన ఆధారాలు, ఛాయాచిత్రాలు ఉన్నప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అధికారులు మాత్రం ఇప్పటివరకు ఫిర్యాదు అందిందా? అందితే ఏ అధికారి విచారణ చేస్తున్నారు? తనిఖీ ఎప్పుడు జరిగింది? ఎలాంటి నోటీసులు జారీ చేశారు? తదుపరి చర్యలు ఏమిటి?, అనే అంశాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. విద్యుత్ శాఖ కూడా స్పందించాల్సిందే! హైటెన్షన్ విద్యుత్ లైన్ కింద నిర్మాణాల ఆరోపణలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు కూడా స్పందించాల్సిన అవసరం ఉంది. నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్ భద్రతకు ప్రమాదం ఉందా? నిర్దేశిత భద్రతా దూరం పాటిస్తున్నారా? అనే అంశాలను స్పష్టం చేయాలని స్థానికులు కోరుతు న్నారు. ప్రజల భద్రతకు ముప్పు కలిగించే పరిస్థితి ఉన్నట్లు తేలితే సంబంధిత శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారా హైటెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలో నిర్మాణాలపై ఫిర్యాదులు, వార్తా కథనాలు వెలువడిన తర్వాత కూడా అధికారులు స్పందించకపోవడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. అధికారులు స్పందించకపోవడానికి కారణం ఏమిటి. నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఎందుకు బహిర్గతం చేయడం లేదు. ఫిర్యాదులపై విచారణ జరిగిందా లేదా? హైటెన్షన్ లైన్ భద్రతా నిబంధనలు పాటిస్తున్నారా లేదా? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశంలో చూద్దాం. పరిశీలిస్తాం.. చర్యలు తీసుకు ంటాం అనే మాటలకు పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడి ంచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ సర్కిల్--49 అధికారులు, శేరిలింగంపల్లి జోనల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా? లేక ఈ వ్యవహారంపై కొనసాగుతున్న మౌనం మరింత కాలం కొనసాగుతుందా? అనేది వేచి చూడాలి..

# మోడల్ స్కూల్లో ఘనంగా వన మహోత్సవం

తెలంగాణ పత్రిక ఆగస్టు 25

శంకరపట్నం మండలంలోని మోడల్ స్కూల్లో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. నేటి తరంతో



పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని సంరక్షించి పెంచడం కూడా అంతే ముఖ్యమని సూచించారు. పాఠశాల విద్యార్థులు మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పరిసర ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆమె కోరారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనిత, కేశవపట్నం సర్పంచ్ రాజేంద్రప్రసాద్, హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా గొల్లపల్లి నరేష్ గౌడ్ ఎన్నిక



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల యువజన గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా గొల్లపల్లి నరేష్ గౌడ్,ఉపాధ్యక్షులుగా కుశిగుంపుల సురేష్ గౌడ్ గుర్రం రాజు గౌడ్,(కొత్తపల్లి) ప్రధాన కార్యదర్శి ఆశయ్యగారి నవీన్ గౌడ్ కోశాధికారి-నారాయణగారి సంతోష్ గౌడ్ కోశాధికారి పాపగరి హరీష్ గౌడ్ కార్యదర్శులుగా లింగంపల్లి సతీష్ గౌడ్,పాపగారి ప్రశాంత్, గడ్డమీది విజయ్ గౌడ్ పుల్లూరి సంతోష్ గౌడ్ నాగంపేట,నేరేళ్ల శ్రీనివాస్ గౌడ్ మల్లారెడ్డిపేట, బిందె సోమశేఖర్ గౌడ్ లింగన్నపేట,గుర్రం ప్రవీణ్ గౌడ్.చింతల ఆంజనేయులు గౌడ్,చేరాలా అరవింద్ గౌడ్,దుంపల నితిన్ గౌడ్, ఎర్ర సంతోష్ గౌడ్,సోషల్ మీడియావారియర్,పాపగరి ఆశువర్ధన్ గౌడ్,గొల్లపల్లి చరణ్ గౌడ్,గోపగారి అశృత్ గౌడ్,నాగపూరి పండరి గౌడ్ లను యువజన సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నరేష్ గౌడ్ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలోని యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తనకు తోటి యువజన సంఘ సభ్యులు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు



# భూముల రీ-సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ కె.హైమవతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకమైన, పగడ్బందిగా సేవలు అందించాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సర్వే-ల్యాండ్ అధికారులను ఆదేశించారు. సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలోనీ ఇదివరకు వరి కొనుగోలు నిర్వహించే ప్రాంతంలో చేస్తున్న ప్రభుత్వ భూమి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న భూ పునఃసర్వే



కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పునఃసర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రతి లైసెన్స్డ్ రీ-సర్వేయర్ వారికి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా భూ పునఃసర్వే పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగాన్ని కూడా పాటించాలని తెలిపారు. భూముల రీ-సర్వే అంటే ఇప్పటికే ఉన్న భూమి రికార్డులను, భూమి సరిహద్దులను, విస్తీర్ణాన్ని ఆధునిక సర్వే పద్ధతులతో మళ్లీ కొలిచి, రికార్డులతో సరిపోల్చే విధంగా ఈ ప్రక్రియ పగడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సర్వే ల్యాండ్ ఏడి సుదర్శన్, మండల సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్



-పార్టీలో పనిచేసే వారికి ప్రతిఫలం తప్పక లభిస్తుంది మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని మంగళవారం రోజున జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మండల అధ్యక్షుని సమక్షంలో ఉత్తర్వులు జారీ చేశారు ఇట్టి ఉత్తర్వుల్లో ఉపాధ్యక్షుల నుండి ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరకు 21 మంది కార్యకర్తలకు అవకాశం కల్పించారు ఇట్టి నియామకము పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ జిల్లా



ప్రధాన కార్యదర్శి గాండ్ల బాలలక్ష్మి జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్ వీర్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ జాబితాలో పేరు లేని నాయకులకు త్వరలోనే అనేక రకాలైన కమిటీలు చైర్మన్ పదవులు ఉన్నందున అందరికీ తగు స్థాయిలో ప్రతి ఒక్క



Email : sangeetham.srinivas.inc@gmail.com
: sangeethamsrinivas45@gmail.com
Mobile: 9885216306
8328004425

DISTRICT CONGRESS COMMITTEE
RAJANNA SIRCILLA
Near Konda Laxman Bapuji Circle, Bypass Road, Vidyanagar, Rajanna Sircilla Dist. Head Quarters

SANGEETHAM SRINIVAS
President
Date: 25-08-2026

The following names are appointed as GAMBHIRAOPET MANDAL Committee

| Sl.No. | Name | Position |
|---|---|---|
| 01 | JOGU SURESH | Vice President |
| 02 | ERRA KISHAN GOUD | Vice President |
| 03 | BANGLA RAJU GOUD | General Secretary |
| 04 | MD TAHIR | General Secretary |
| 05 | SK TAJODDIN | General Secretary |
| 06 | ELLY BALAKISHAN | General Secretary |
| 07 | TEKUMALLA PRAVEEN | Secretary |
| 08 | SHANIGARAPU NARESH VARM | Secretary |
| 09 | YATYUR RENUKA | Secretary |
| 10 | GURAM RAJU | Secretary |
| 11 | GADHYA SRIJA | Secretary |
| 12 | ERIGI PARSHARAMULU | Secretary |
| 13 | MUGULALA RAMCHNDRAM | Executive Member |
| 14 | MOHAMMD HASIN | Executive Member |
| 15 | RAGULA ANJI REDDY | Executive Member |
| 16 | GUNGULOTHU KALYANI | Executive Member |
| 17 | RAUBOEENA NAGAIAH | Executive Member |
| 18 | KOMATI BAGYA | Executive Member |
| 19 | PEDHAVENI MALAIAH | Executive Member |
| 20 | JOGU CHANDU | Executive Member |
| 21 | MOTHE LATHA | Executive Member |

SANGEETHAM SRINIVAS
President

H.No 5-1-32, Venkateshwara Temple Street, SIRCILLA-505301,
Dist: Rajanna Sircilla.

కార్యకర్తకు న్యాయం చేయడం జరుగుతుందని ఎవరు కూడా అసంతృప్తికి, నిరాశకు గురి కావద్దని విజ్ఞప్తి చేశారు

# కామారెడ్డి నియోజకవర్గంలో పలువురు పీఏసీఎస్ చైర్మన్ల నియామకం

-చైర్మన్లను సన్మానించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి, ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గం లోనూతన వ్యవసాయ సహకార సంఘాలచైర్మన్లు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు .కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)కు నూతన చైర్మన్ల నియామకం జరిగింది. బిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, అంతంపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా చిట్టేడి సుధాకర్‌రెడ్డి, దోమకొండ పీఏసీఎస్ చైర్మన్‌గా అనంతరెడ్డి, మాచారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన పీఏసీఎస్ చైర్మన్లు మంగళవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు.



రైతుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతం, రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు పారదర్శకంగా అందేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. పీఏసీఎస్‌లు కేవలం రుణాలు అందించే సంస్థలుగా కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగం బలోపేతానికి కీలకమైన కేంద్రాలుగా పనిచేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు. అలాగే సహకార సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వ సహకారం అందేలా నూతన చైర్మన్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం నూతనంగా నియమితులైన పీఏసీఎస్ చైర్మన్లను మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని నూతన చైర్మన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాత రాజు,ఆశ పోయిన శ్రీనివాస్, నాగన్న గారి నరేందర్ రెడ్డి, బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి , తిరుమల్ గౌడ్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, సుతారి రమేష్, గణేష్ నాయక్, శ్యామ్ రెడ్డి, బాగా రెడ్డి, సర్పంచులు, ఐరన్ నరసయ్య, సంతోష్ రెడ్డి, మధు, సలీం, సంజీవరెడ్డి మన, పాముల లింబాద్రి, దయాకర్ రెడ్డి, దుంపల మోహన్ రెడ్డి, బన్సీలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ప్రపంచానికి తల్లి,పేదలు ఆమె నేస్తం

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,ఆగస్టు 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మదర్ తెరిస్సా ప్రపంచానికి తల్లి వంటిది సేవలో ఒక మేటి ఆమె అసలు పేరు ఆగ్నేస్ గొంజా బోయాజియు. ఆమె 1910 ఆగస్ట్26నాడుజన్మించారు.మదర్ తెరిస్సా భారతదేశా నికి వచ్చి ముఖ్యంగా కలకత్తా లోనినిరు పెదలలకు ఆశ్రయం ఆహారం , సంరక్షణ అందించారు.1950 లో ఆమె మిషనరీస్ ఆఫ్ చారిటీని స్థా పించారు.ఆ సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు ఆశ్ర యం,ఆహారం కుష్టు రోగుల కు సేవ కార్యక్రమలు నిర్వహించారు.పేదలకు సేవ వారి ఇళ్లకు వెళ్లి వారికి ఆహారం అవసర మైన సాహయం అందిం చా రు,మురికి వాడల్లోని పేద పిల్లల కోసం పాఠశాల ను స్థాపించారు.అనారోగ్యం తో ఉన్నవారికివైద్యస హాయం, సేవల్లో పాల్గొన్నారు,చివరి దశ లో కొట్టు మిట్టాడుతున్న వా రికి 1952 లో కలకత్తా లో నిర్మల్ హృదయ్ స్థాపించి ఆ శ్రయం కల్పించిఆదరణచూపా రు.1950 లో. మిషనరీ ఆఫ్ చారిటీని స్థాపించి నిరంతరం సేవలు అందించారుఆమె చేసిన సేవలకు గుర్తింపు గా 1962 లో భారత



ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాన్ని 1980 లో భారత రత్నను,1979 ప్రపంచం లోని అత్యున్నత నోబెల్ శాంతి బహుమతి లభించింది.మదర్ తెరిస్సా క్రైస్తవురాలు అయినప్పటికీ మానవత్వమే గొప్ప మతం అని మానవ సేవే మాధవ సేవ అనినిరూపించింది. భారతీయురాలు కాకపోయినప్పటికి భారతీయుల నిరుపేదలు, రోగ గ్రాస్థులు నిరాశ్రయుల సేవలో తరించి న గొప్ప మానవత మూర్తి,ఆమె తత్వాన్ని నేటి యువత ఆదర్శం గా తీసుకుం టే నిరాశ్రయులకు కొండంత అండ.

## 27 ధర్నాను విజయవంతం చేయండి టీ ఇ జె ఏ సి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ధర్నా



చేగుంట ఆగష్టు 23/2026 (తెలంగాణ పత్రిక )

చేగుంట కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ లు రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ సిస్టం తీసుకురావాలని మరియు.పీ. అర్ సి.మరియు పెండింగ్ లో ఉన్న ఆరు డి ఏ లను వెంటనే ప్రకటించాలని ఇ హెచ్ స్ లోని లోపాలను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా హాజరు కావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టి ఈ జె ఏ సి నాయకులు చేగుంట ఎమ్మార్వో బాల లక్ష్మి, ఎంపీడీవో సిబ్బంది విజయ్, టిఆర్టిఎఫ్ అధ్యక్షులు జగన్ లాల్, యుటిఎఫ్ అధ్యక్షులు బాల పోచయ్య, ఎస్ టి యు అధ్యక్షులు పెంటా గౌడ్ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర అధ్యక్షుడికి మద్దతుగా భాగ్యనగర్ తరలిన కామారెడ్డి బిజెపి నాయకులు



కామారెడ్డి ,ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేస్తూ, ?15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్ రాంచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరహార దీక్షకు సంఘీభావంగా కామారెడ్డి పట్టణ బీజేపీ కౌన్సిలర్ లు, నాయకులు బయల్దేరటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 'ఫీజుల బకాయి - బిజెపి లడాయి' పేరుతో తెలంగాణ బిజెపి నేత శ్రీ ఎన్. రామచందర్ రావు చేపట్టిన 2 రోజుల నిరాహార దీక్షకు యువత నుండి వెల్లువెత్తుతున్న మద్దతు వస్తుందని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం ఇకనైనా ఆపాలనీ, ఫీజుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు కి మద్దతుగా కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ కామారెడ్డి పట్టణ కౌన్సిలర్ లు, మరియు బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున తరలినట్లు తెలిపారు.

## వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 25:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ డివిజన్ అటవీ శాఖ మరియు మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మున్సిపాలిటీ, అటవీ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, వాటి పెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఆడోత్ అశోక్, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సింగిల్ విండో అభివృద్ధికి కృషి చేస్తా

-చైర్మన్ అనంతరెడ్డి



కామారెడ్డి, ఆగస్టు 23( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ వ్యవసాయ సహకార సంఘం లోని సభ్యులు గల రైతులకు సేవలు చేయడానికి తాను సంఘాన్ని అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని నూతనసింగిల్ విండో చైర్మన్ అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఆయనకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మండల పార్టీ అధ్యక్షుడిగా, కార్యకర్తగా, క్రమశిక్షణ గల సీనియర్ నాయకుడిగా అనంతరెడ్డి పార్టీకి సేవలందించారని గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి దోమకొండ సింగిల్ విండో చైర్మన్‌గా నామినేట్ చేయడం ద్వారా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ న్యాయం చేశారని అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సహకార సంఘం ద్వారా రైతులకు అందాల్సిన సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు.రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాలు తదితర సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరెడ్డికి సింగిల్ విండో చైర్మన్ పదవి లభించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించడం పట్ల షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. దోమకొండ వ్యవసాయ సహకార సంఘం మరింత అభివృద్ధి సాధించి రైతులకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

# జిల్లా లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

-మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలి
-కామారెడ్డి జిల్లాఅదనపు కలెక్టర్ విక్టర్

కామారెడ్డి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పర్యావరణ పరిరక్షణకు కామారెడ్డి జిల్లాలోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ విక్టర్ పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించవచ్చని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామం లో డీఎఫ్ఓ నీరజ్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ముకుంద రెడ్డి, అధికారులు, గీత కార్మికులతో కలిసి అదనపు కలెక్టర్ విక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలను నాటారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవం కింద చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవి తేజ, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు, గీత కార్మికులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

-నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పించాలి
-పురోగతిలో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-గంభీరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు -25





విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్ పరిశీలించి, తరగతి గదులు, వసతి, తదితర అంశాలపై వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. విద్యాలయంలో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఇతర సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సందర్శనలో సర్పంచ్ మల్లుగారి పద్మ, పంచాయతీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈ లు అన్వర్, సుమలత, ఎంపీడీఓ రాజేందర్, జీసీడీఓ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# H-1Bవీసాలపై భారతీయులకు బిగ్ షాక్..

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఎ-1బీ వీసాలపై 1,03,265 డాలర్ల అదనపు రుసుమును ప్రతిపాదించింది, ఇది సుమారు రూ. 90 లక్షలు. అమెరికాలో ఉద్యోగాలు కోరుకునే భారతీయ నిపుణులకు ఇది పెద్ద షాక్. ఈ రుసుము అమలులోకి వస్తే, వీసా స్పాన్సర్ చేసే కంపెనీలకు భారంగా మారుతుంది. ప్రస్తుతం ఇది ప్రతిపాదన దశలోనే ఉంది; ప్రజల అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటారు.అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణులకు మరో భారీ షాక్ తగిలింది. హెచ్-1బీ వీసాలపై ఏకంగా 1,03,265 డాలర్ల అంటే సుమారు రూ. 90 లక్షల అదనపు రుసుము విధించేలా డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించింది. అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డిహెచ్ఎస్) సోమవారం (ఆగస్టు 24) ఈ ప్రతిపాదనను ప్రకటించింది. అయితే ఇది ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. తుది నిబంధనగా అమల్లోకి వచ్చే వరకు ఈ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ కొత్త రుసుము వార్షిక పరిమితికి లోబడి ఉండే ఎ-1బీ పిటిషన్లకు వర్తించనుంది. సాధారణ కేటగిరీలో ఏటా 65,000 ఎ-1బీ వీసాలు, అమెరికా విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ లేదా అంతకంటే ఉన్నత డిగ్రీ పొందిన వారికి మరో 20,000 వీసాలు కేటగిరీ ఉంది. ఈ రెండు కేటగిరీలకు సంబంధించిన పిటిషన్లపై ప్రతిపాదిత రుసుము వర్తిస్తుంది. అయితే క్యాప్‌కు లోబడి లేని ఎ-1బీ దరఖాస్తులకు ఈ అదనపు రుసుము వర్తించదు. కొన్ని ఉన్నత విద్యాసంస్థలు, ప్రభుత్వ పరిశోధనా సంస్థలు, లాభాపేక్షలేని పరిశోధనా సంస్థలకు సంబంధించిన క్యాప్-ఎగ్జెంప్ట్ పిటిషన్లు ఈ ప్రతిపాదన పరిధిలోకి రావు.

**ప్రభుత్వ ఖర్చుల కోసమేనంటున్న DHS**

ఈ రుసుము ద్వారా ఏడాదికి సుమారు 8.8 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరుతుందని డిహెచ్ఎస్ అంచనా వేసింది. ఇమ్మిగ్రేషన్ దరఖాస్తుల పరిశీలన, భద్రతా తనిఖీలు, మోసాల నిరోధం, ఇమ్మిగ్రేషన్ కోర్టులు, కాన్సులర్ సేవలు, కార్మిక ప్రమాణాల అమలు వంటి ప్రభుత్వ కార్యకలాపాల ఖర్చులను భరించేందుకు ఈ మొత్తాన్ని ఉపయోగించనున్నట్లు తెలిపింది. ఈ ప్రతిపాదన ఇప్పటికే న్యాయపరమైన సవాళ్లకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో 100,000 డాలర్ల ఎ-1బీ రుసుమును విధించే ప్రయత్నంపై కోర్టుల్లో వివాదం నెలకొంది. కొత్త ప్రతిపాదనపై కూడా వ్యాపార సంస్థలు, ఇమ్మిగ్రేషన్ నిపుణులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉంది.

**భారతీయులపై ప్రభావం ఎంత?**

H-1B కార్యక్రమాన్ని అత్యధికంగా ఉపయోగించుకునే దేశాల్లో భారత్ ముందంజలో ఉంది. అమెరికాలో టెక్నాలజీ, ఇంజినీరింగ్, పరిశోధన తదితర రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది భారతీయ నిపుణులు ఈ వీసాపై ఆధారపడుతున్నారు. కొత్త రుసుము అమల్లోకి వస్తే, ఈ మొత్తాన్ని సాధారణంగా ఉద్యోగులను స్పాన్సర్ చేసే అమెరికన్ సంస్థలే భరించాల్సి ఉంటుంది. దీంతో విదేశీ నిపుణులను నియమించుకోవడం కంపెనీలకు మరింత ఖరీదైన వ్యవహారంగా మారే అవకాశం ఉంది. ప్రతిపాదనపై ప్రజల నుంచి 30 రోజుల పాటు అభిప్రాయాలను డిహెచ్ఎస్ స్వీకరించనుంది. అనంతరం వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుంది. అందువల్ల ప్రస్తుతానికి ఇది చట్టంగా అమల్లోకి వచ్చిన రుసుము కాదని గుర్తించడం కీలకం.

# హైదరాబాద్‌లో ఫేక్ డాక్టర్ల గుట్టురట్టు..

-నకిలీ సర్టిఫికెట్లతో ప్రాణాలతో చెలగాటం, 11 మంది అరెస్ట్.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి




హైదరాబాద్ నగరంలో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొరడా ఝులిపించారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నకిలీ డాక్టర్లు ఎటువంటి సరైన వైద్య విద్య అభ్యసించకుండానే, ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ యూనివర్సిటీల పేరుతో నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను సృష్టించారు. కేవలం కాంపౌండర్లుగా, నర్సులుగా, మెడికల్ షాపుల్లో పనిచేసిన అనుభవంతో వీరు ఏకంగా క్లినిక్‌లు తెరిచి అల్లోపతి వైద్యం చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోజుకు 50 నుంచి 100 మంది వరకు రోగులకు ట్రీట్ మెంట్ ఇస్తూ సెలైన్లు, ఇంజెక్షన్లు, యాంటీబయాటిక్స్ ఇస్తూ ప్రజల ప్రాణాలను తీవ్ర ప్రమాదంలో పడేస్తున్నారు. ఒక్కో రోగి నుంచి రూ. 50 నుంచి రూ.200 వరకు ఫీజుగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు, ప్రముఖ హాస్పిటల్స్ మరియు డాక్టర్ల పేరుతో ఉన్న రబ్బర్ స్టాంపులు, లెటర్ ప్యాడ్లు, పెద్ద ఎత్తున మందులు, గ్లూకోజ్ బాటిల్స్, ఇతర వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

# “కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం”

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగస్టు 25

మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జీఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు ఏఐటీయూసీ టు జీఎం గోవిందరావు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య , ఫిట్ సెక్రటరీ భూక్యా రమేష్ పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ టి. నాగార్జున, రాజశేఖర్ పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎజిఎం (సివిల్) సి హెచ్.రామకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వర రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహతో, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, , ఏరియా ఇంజినీర్ వి రామకృష్ణ ,డిజిఎం (ఈఅండ్ఎం) ఏరియా వర్క్ షాప్ జే. క్రిస్టోఫర్, , ఏరియా స్టోర్స్ డిజిఎం శ్రీనివాసరావ్ , ఆర్.సి. హెచ్.పి ఎస్ ఈ (ఈ & ఎం ) లింగా , ఏ.ఎస్.ఓ అభిలాష్ , ఇతర అధికారులు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల అడుగులు

-ఈ సీజన్లో 1700 ఎకరాల్లో ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగు
-సత్ఫలితాలు ఇస్తున్న అవగాహన కార్యక్రమాలు
-క్షేత్రస్థాయిలో ప్రతి వారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన
-ఉత్తమ రైతులకు అభినందనలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్ట్ -25





ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతుల అడుగులు వేస్తున్నారు. దీర్ఘకాలికంగా ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, అలాగే కూరగాయలు, పూల తోటల సాగు చేస్తున్నారు. కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక దృష్టి.. పక్కా కార్యాచరణ సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రతి వారం జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న రైతులను నేరుగా కలిసి సాగు విధానాలు, పంట దిగుబడి, ఆదాయం తదితర వివరాలు సేకరిస్తూ.. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

**విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు..**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రణాళిక ప్రకారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగుతో లాభాలను వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ.. కరపత్రాలు రైతులకు పంచి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉద్యానవన, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో నిర్వహించారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 420 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు.

**1250 ఎకరాల్లో కూరగాయల సాగు..**

ఎల్ నినో ప్రభావం, ఇబ్బందులు అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశం జిల్లాలోని రైతులు దాదాపు 1250 ఎకరాల్లో వివిధ రకాల కూరగాయలు, 35 ఎకరాల్లో వివిధ రకాల పూల మొక్కలు సాగు చేస్తున్నారు. ఆయా పంటల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం సమకూరుతున్నది.

సంప్రదాయ వరిసాగుకు స్వస్తి పలికి 25 నుంచి ముప్పై ఏండ్ల పాటు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ తోటల సాగు వైపు రైతులు మారారు. ఈ సీజన్లో జిల్లాలో ఇప్పటివరకు 162 మంది రైతులు 420 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారు. మొదటి మూడు ఏండ్లపాటు అంతర పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం ఆయిల్ పామ్ ఒక టన్నుకు రూ. 23 వేలపైగా ధర ఉంది. జిల్లాలో సంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలుకుతూ.. మిగితా పంటలు సాగు చేస్తున్న ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రతి మంగళవారం క్షేత్రస్థాయిలో కలిసి .. సాగు విధానాలు, దిగుబడి, లాభాలు తదితర అంశాలు తెలుసుకొని.. అభినందిస్తున్నారు.

**రెండు ఎకరాల్లో బంతి పూల సాగు ..**

గంభీరావుపేట మండలం గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం తనకు ఉన్న మూడున్నర ఎకరాల నుంచి రెండు ఎకరాలలో జూలైలో బంతి పూల సాగు చేపట్టారు. ఈ పంట నాటిన 60-65 రోజుల నుంచి సెప్టెంబర్ నుండి ప్రారంభమై డిసెంబర్ వరకు కొనసాగుతుంది. ప్రతి 2-3 రోజుల వ్యవధిలో పూల కోత చేయవచ్చు, ఇది 60-75 రోజుల పాటు కొనసాగుతుంది. ఎకరానికి సుమారు 45-50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రెండు ఎకరాల సాగుకు గాను రైతు రూ. 50 వేల నుంచి రూ. 60వేల వరకు ఖర్చు చేశారు. ఇందులో ఉద్యాన శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులకు కలిపి 50 శాతం రాయితీ లేదా ఎకరానికి రూ. 8వేల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రాయితీ అందనుంది. రైతుకు సగటున ఒక్కో కిలో బంతి పూలకు రూ 60 ధర లభిస్తుంది. దసరా, దీపావళి, శుభకార్యాలు, అయ్యప్ప పూజా కార్యక్రమాలతో ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే ఉంది.

**జిల్లా కలెక్టర్ అభినందన..**

గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం వరి సాగును వదిలి బంతి పూల సాగు చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? పంట ఎన్ని రోజుల్లో చేతికి వస్తుంది? ఎంత ఆదాయం వస్తుంది? అనే వివరాలను రైతు మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. అతడిని శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వరి పంటకు ప్రత్యామ్నాయంగా బంతి పూల సాగు చేయడం అభినందనీయమని కొనియాడారు. మిగితా రైతులు ఆదర్శంగా తీసుకొని తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ, ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. పరిశీలనలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ ల పితామహుడు బీపీ మండల్ 109వ జయంతి

-బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మండల్ చిత్రపటానికి పూలమాలలతో ఘనమైన నివాళులు....బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 25:(తెలంగాణ పత్రిక):-




కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసి నటువంటి గెజిట్ లో ఓబీసీల కు సంబంధించిన కాలం లేకపోవడం చాలా అన్యాయం సిగ్గుచేటు దుర్మార్గం ఓబీసీ రిజర్వేషన్ ల సాధన కోసం బీపీ మండల్ చేసిన కృషి ఎంతో విలువైనదని మండల్ కమిషన్ సిపారసులన్నింటిని వెంటనే అమలు చేయాలి. బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కొరకు ముఖ్యంగా యువకులు ప్రతి ఒక్కరునడుం బిగించి పాటు పడాలన్నారు. బీసీలను పట్టి పీడిస్తున్న పేదరికం వెనుకబాటు తనం నుంచి వారిని బయటపడేసే ప్రయత్నంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ చేసిన కృషి మరువలేనిదని దేశంలో 60 శాతం పైగా జనాభా కలిగిన ఓబీసీలకు విద్య ఉద్యోగ తదితర రంగాల్లో రిజర్వేషన్ల కోసం బీపీ మండల్ చేసిన కృషి అనిర్వచనం మైనదని బీసీల ఆరాధ్యులు బీసీ రిజర్వేషన్ల పితామహుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీపీ మండల్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ 109 వ జయంతిని స్థానిక మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా మండల్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగిందన్నారు. అనంతరం బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ బీహార్ లోని సామాన్య యాదవ్ కుటుంబంలో జన్మించి పూలే అంబేద్కర్ వారసత్వానికి పుచ్చుకొని ఎమ్మెల్సీగా ఎంపీగా ఎన్నిక కావడమే కాకుండా బీహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందించారు జనతా ప్రభుత్వం లో మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆర్టికల్ 340 ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో ఓబీసీలకు 27% రిజర్వేషన్ల కల్పన కోసం బీపీ మండల్ అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేశారు స్వాతంత్రం వచ్చిన 45సంవత్సరాల తర్వాత ఓబీసీలకు రిజర్వేషన్లు సాధించిన ఘనత బీపీ మండల్ దక్కుతుందన్నారు బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం వెనుక బాటు తనం నుంచి వారిని బయటపడేసి ప్రయత్నం లో ల బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ చేసిన కృషి మరువలేనిది అని బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కొనియాడారు బీపీ మండల్ వెనుకబడిన తరగతుల కమిషన్ కు అధ్యక్షతన వహించారు ఇది 1980లో తన నివేదికను సమర్పించిందిఈ కమిషన్ సిపారసుల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు మరియు విద్య సంస్థలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు మనకు గారికి ఇచ్చాయి మండల్ సామాజిక న్యాయం అణగారిన వర్గాల హక్కుల కోసం ముఖ్యంగా ఓబీసీల కోసం గట్టిగా వాదించారని అని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తునటువంటి జనగణనలో కులగణనకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి గెజిట్ నోటిఫికెషన్లో ఓబీసీల కు సంబంధించిన కాలం లేకపోవడం చాలా సిగ్గు చెటన్నారు జనగణన లెక్కింపు కార్యక్రమంలో 28అంశాలతో కూడిన విడుదల చేసి దానిలో కూడా ఓబీసీల కాలం ఉంచలేదు 12వ కాలంలో ఎస్సీ ఎస్టీ అండ్ అదర్స్ అని పెట్టడం జరిగి ందని కానీ క్యాస్ట్ ఓపెన్ గా పెట్టకపోవడంతో ఓబీసీ అని లేకపోవడం వల్ల ఓబీసీ లో ఉన్నటువంటి కులాలను లెక్కించడం కష్టంగా మారుతుందని అని అన్నారు. కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రాలను యూనిట్లగా తీసుకొని ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి ఓబిసి కులాలను లెక్కచేస్తే దేశవ్యాప్తంగా లెక్కలు చేయడానికి సులువుగా ఉంటుందని భావించారు ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇలా బీసీల లెక్కలను తీయకపోతే రానున్న రోజుల్లో జెన్ జి ఉద్యమ తరహాలో ఉద్యమించి బీసీల హక్కుల కోసం పోరాడుతామని హెచ్చరించారు అని అన్నారు. ఇప్పటికైనా బీసీలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు బిపి మండల్ బిందేశ్వరి ప్రసాద్ మండలం 109 వ జయంతి సందర్భంగా మండల్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువకులు నడుం బిగించి కలిసికట్టుగా కృషి పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో!! బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, రేవంతు మహేష్, సంతోష్, నరేష్, చింటూ, అభిలాష్,సమీర్, సాత్విక్, అక్షయ, వైష్ణవి, నికిత, కార్తీ క్,రామ్, చరణ్, లలిత, గౌతమి, నందిని, సరస్వతి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాఠశాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలి

-విద్యార్థులకు ఇబ్బందులను కలిగించవద్దు
-టిఎన్ఎస్ఎఫ్,టిజెఎస్,టి ఎన్విఎస్




కామారెడ్డి ,ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మరియు ఏటిసి (అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్స్ ను) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కంబాల లక్ష్మణ్ యాదవ్,విద్యార్థి జిల్లా అధ్యక్షుడు వినయ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాలు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్ లు మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మరియు ఏటీసీ విద్య సంస్థలను కామారెడ్డి డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,రవాణా సదుపాయాలు,మౌలిక వసతులు లేని చోట వీటిని ఏర్పాటు చేస్తే వాటి లక్ష్యం దెబ్బతింటుందని ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి డిగ్రీ కళాశాల భూములు రిజిస్ట్రేషన్ కాలేదని ఇప్పుడు కళాశాల పేరు మీద భూములు ఉన్నప్పటికీ దూర ప్రాంతాల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతులు విద్య సంస్థలు ఏర్పాటు కావాలని ఇచ్చిన భూములను నిరుపయోగంగా ఉంచి విద్యార్థులకు నష్టం చేస్తున్నారని అన్నారు. విద్యాసంస్థలు జిల్లా కేంద్రానికి వచ్చేంతవరకు పోరాటం చేస్తామని దానికి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించాలని లేకపోతే నిరవధిక దీక్షలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వినయ్ రాజు సందీప్ సతీష్ మధు రాహుల్ నవనీత్ లు పాల్గొన్నారు.

# టెక్రియాల్ చెరువు కాలుష్యంతో రైతులు, పశువులకు తీవ్ర ఇబ్బందులు

-వినాయక విగ్రహాల నిమజ్జనంతో నీరు కలుషితం
-పంటలపై ప్రభావం
-చెరువు నీటిపై ఆధారపడుతున్న రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

కామారెడ్డి, ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టెక్రియాల్ గ్రామంలో సుమారు 560ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు కాలుష్యంతో రైతులు, పశువుల పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఈ చెరువు నీటిని గ్రామ ప్రజలు తాగునీటి అవసరాలకు సైతం వినియోగించుకునేవారని, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వారు చెబుతున్నారు. దాదాపు పది నుంచి పదిహేనేళ్ల క్రితం వరకు చెరువు నీటిని ప్రజలు వినియోగించుకునే స్థాయిలో ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే కాలక్రమేణా చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనాలు పెద్దఎత్తున నిర్వహించడం, విగ్రహాల తయారీలో ఉపయోగించే రంగులు, రసాయనాలు నీటిలో కలవడం తదితర కారణాలతో చెరువు నీరు తీవ్రంగా కలుషితమైందని వారు తాగక రైతులకు నష్టం చెరువు నీరు కలుషితం కావడంతో ప్రస్తుతం పశువులు సైతం ఆ నీటిని తాగేందుకు నిరాకరిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. కలుషిత నీటిని తాగిన పశువులు అనారోగ్యానికి గురికావడంతో పాటు, కొన్ని సందర్భాల్లో పశువులు మృతి చెందిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చెరువు నీటిని సాగునీటి అవసరాలకు వినియోగిస్తున్న రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. కలుషిత నీటిని పొలాలకు వినియోగించడం వల్ల పంటలపై ప్రతికూల ప్రభావం పడుతోందని, పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గుతున్నాయని రైతులు వాపోతున్నారు. దీంతో చెరువుపై ఆధారపడి జీవిస్తున్న అనేక మంది రైతులు ఆర్థికంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి టెక్రియాల్ చెరువు నీటి నాణ్యతపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలన చేపట్టి, నీటి నమూనాలను పరీక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెరువు కాలుష్యానికి గల కారణాలను గుర్తించి, నీటిని శుద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో చెరువు నీరు మరింత కలుషితం కాకుండా వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చెరువు నీటిపై ఆధారపడుతున్న రైతులు, పశువుల పెంపకందారుల సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించి, వారికి న్యాయం చేయాలని టెక్రియాల్ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. చెరువు నీటి కాలుష్యంపై శాస్త్రీయ పరీక్షలు నిర్వహించి, వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకువచ్చి, రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలి





**-రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు**

**కామారెడ్డి ,ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట్ పరీక్ష నిర్వహణ, పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు సులభమైన ప్రయాణాలు, వసతి, స్మార్ట్ పాస్‌లు ఇతర సౌకర్యాలు కల్పించి 27 గుర్తించిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యాటక రంగ అభివృద్ధి, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరణానంతరం కంటి దానం -- మరొకరి జీవితంలో వెలుగులు నింపే మహోన్నత సేవ"




**కామారెడ్డి, ఆగస్టు 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కంటి దానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించి, కంటి చూపు కోల్పోయిన వారికి కార్నియా మార్పిడి ద్వారా చూపును అందించేందుకు ప్రజలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కంటి దాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తెలిపారు. కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా కామారెడ్డి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు లు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు. కంటి దానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ, కంటి దానం అనేది ఒక వ్యక్తి మరణానంతరం కూడా మరో ఇద్దరి జీవితంలో వెలుగును నింపే గొప్ప మానవతా సేవ అని అన్నారు. చూపు కోల్పోయిన కొంతమంది వ్యక్తులకు కార్నియా మార్పిడి ద్వారా దృష్టిని పునరుద్ధరించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు కంటి దానంపై ఉన్న అపోహలను తొలగించుకొని, కంటి దానం గురించి కుటుంబ సభ్యులతో ముందుగానే చర్చించుకోవాలని సూచించారు. కంటి దానం చేయాలనే సంకల్పం కుటుంబ సభ్యులకు తెలియజేయడం ఎంతో ముఖ్యమని, మరణం సంభవించినప్పుడు వెంటనే సంబంధిత కంటి బ్యాంకు లేదా అధీకృత ఆరోగ్య సంస్థకు సమాచారం అందించడం ద్వారా కంటి సేకరణకు సహకరించవచ్చని తెలిపారు. ర్యాలీ ద్వారా విస్తృత అవగాహన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన మార్గాల మీదుగా కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు కంటి దానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహనా నినాదాలు చేశారు. "కంటి దానం చేయండి -- అంధుల జీవితాల్లో వెలుగులు నింపండి" "మరణానంతరం కంటి దానం -మహోన్నత మానవతా సేవ" "మీ కళ్లతో మరో ఇద్దరి జీవితాలకు చూపునివ్వండి" "కంటి దానం -- జీవితాంతం గుర్తుండే దానం" "చూపును పంచండి -- వెలుగును పెంచండి" అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అపోహలను తొలగించాలి కంటి దానం గురించి సమాజంలో ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. కంటి దానం అనేది శాస్త్రీయంగా, వైద్యపరమైన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించే ప్రక్రియ అని పేర్కొన్నారు. కంటి దానం చేయాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ అధీకృత కంటి బ్యాంకులు మరియు సంబంధిత వైద్య సంస్థల ద్వారా సరైన సమాచారం తెలుసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యుల సహకారం, సమయానుకూల సమాచారం మరియు వైద్య సిబ్బంది సమన్వయం కంటి సేకరణలో ముఖ్యమైనవని తెలిపారు. ప్రజలకు డీఎంహెచ్ఓ పిలుపు కంటి దాన పక్షోత్సవాలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో శాశ్వతమైన సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చే ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని డాక్టర్ జె. వెంకటి పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం కంటి దానం గురించి తెలుసుకోవాలని, కుటుంబ సభ్యులతో చర్చించి దానంపై తమ అభిప్రాయాన్ని ముందుగానే తెలియజేయాలని కోరారు. ఒక వ్యక్తి మరణానంతరం అతని/ఆమె కళ్ల ద్వారా మరో ఇద్దరు వ్యక్తులకు చూపు లభించే అవకాశం ఉండటం గొప్ప మానవతా విలువకు నిదర్శనమని తెలిపారు. మన జీవితం ముగిసినమన కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు కొనసాగవచ్చు. కంటి దానం ద్వారా మరొకరికి చూపు ప్రసాదిద్దాం. అని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం కంటి దాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలోని వివిధ ఆరోగ్య సంస్థల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కంటి దానం ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇతర ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బంది ద్వారా కుటుంబ స్థాయిలో కంటి దానంపై అవగాహన కల్పించాలని సూచించారు. కంటి దానం గురించి సరైన సమాచారం ప్రతి కుటుంబానికి చేరేలా ఆరోగ్య శాఖ నిరంతరం కృషి చేస్తుందని డీఎంహెచ్ఓ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ అవగాహన ర్యాలీలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కంటి దాన పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా కంటి దానం -- చూపు కోసం, మానవత్వం కోసం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. ప్రజలకు ప్రత్యేక సందేశం కంటి దానం గురించి తెలుసుకోండి కుటుంబ సభ్యులతో చర్చించండి -- మరణానంతరం కంటి దానానికి ముందుకు రండి. మీ కళ్లను దానం చేయండి. మరొకరి జీవితంలో వెలుగులు నింపండి! ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ గౌడ్ ఆర్ ఎం ఓ, డాక్టర్ స్వప్న, ఆప్తాలమాలజిస్ట్, డాక్టర్ రాజు ఏవో, డాక్టర్ చందన ప్రియా, ఐఎంఏప్రెసిడెంట్ డాక్టర్ మల్లికార్జున్,రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ రాజన్న, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, గంగాధర్,లింబాద్రి హరికిషన్, రవీందర్, రంజిత, మహేందర్ రెడ్డి,వేణుగోపాల్, చెలపతి, విఠల్ రావు , శ్రీనివాస్ రెడ్డి ,శ్యామల,రవి , రమణ,గణేష్ తదితరులు అలాగే వర్డ్,సఖి, ఎన్జీవో ప్రతినిధులు మొదలైన వారు పాల్గొన్నారు.